₹ 10

జనరాజకీయం కోసం...

# లోక్‌సత్తా టైమ్స్

ఏప్రిల్ 16-30, 2011 పక్షపత్రిక సంపుటి 2 సంచిక - 8






## అవినీతిపై అన్నా హజారే పోరు బాట

## రాజకీయాన్ని మార్చండి ద్వేషించకండి



ప.గో జిల్లా ఆచంట రైతు సదస్సులో డా॥ జేపీ




తణుకులో లోక్‌సత్తా పార్టీ కార్యకర్తల సమావేశంలో జేపీ





తణుకులో మళయాళ స్వామి ఉత్సవాల సందర్భంగా రైతుల సమావేశంలో డా॥ జేపీ





ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా




విజయనగరం జిల్లా పార్టీ సమావేశం



జ్యోతిబాపూలే జన్మ దినోత్సవ సందర్భంగా

జన రాజకీయం కోసం...

# లోక్‌సత్తా టైమ్స్

సంపుటి - 2 సంచిక - 8 పక్షపత్రిక ఏప్రిల్ 16-30, 2011

## లోపలి పేజీల్లో...

అవినీతిపై అన్నా హజారే పోరుబాట.............. 5
భవిష్యత్ తరాల కోసమే అన్నా హజారే దీక్ష...... 6
లోక్‌పాల్ ఈ రూపంలో వద్దే వద్దు................ 7
జనభారతం............................................10
వృద్ధిరేటు తగ్గిన రాష్ట్ర జనాభా.......................12
ఆంధ్రప్రదేశ్‌లో విద్యా, వైద్యం తీసికట్టు.............15
వివిధ దేశాలలో షరతులతో నగదు
బదిలీ పథకం........................................ 16
ప్రాముఖ్యం తగ్గిన చరిత్ర.......................... 20
పంటల బీమా పథకం............................... 22
రాష్ట్రం ప్రతిపాదించిన పంటల మద్దతు ధరలు...... 25
చట్టం వున్నా తప్పని గృహహింస.................. 26
పంచాయితీల్లో సగం మహిళకే..................... 27
పాత రాజకీయంలో కొత్త సమీకరణలు........... 28
లోక్‌సత్తా పార్టీ కార్యకలాపాలు.................... 30

# అన్నా హజారే పోరులో ప్రత్యేకతలు

అవినీతికి వ్యతిరేకంగా జనలోక్ పాల్ చట్టం కోసం అన్నా హజారే దీక్ష చేపట్టారు. దేశ ప్రజలు ఆయనకు మద్దత్తు పలికారు. మీడియా సానుకూల పాత్ర పోషించింది. ప్రభుత్వం స్పందించింది. కొత్త చట్టం రూపకల్పనకు ఉమ్మడి కమిటీ ఏర్పాటును అంగీకరించింది. వచ్చే పార్లమెంటు సమావేశాలలో చట్టం చెయ్యడానికి సంసిద్ధతను వ్యక్తం చేసింది.

అన్నా హజారే నిరాహారదీక్ష ఒక జాతీయ ఉద్యమరూపం ధరించింది. భాషలకీ, ప్రాంతాలకీ, మతాలకీ, కులాలకీ అతీతంగా అందరినీ కదిలించింది. ఇదొక శుభ పరిణామం. ఇటీవల కాలంలో దేశం జాతీయదృష్టిని కోల్పోతున్నది. వ్యక్తి ప్రయోజనాలే తప్ప సమాజ ప్రయోజనాలను పట్టించుకునే స్థితి తగ్గిపోతున్నది. భావోద్వేగ సమస్యలే తప్ప జాతిని పట్టి పీడిస్తున్న సమస్యల మీద స్పందన కొరవడుతున్నది. ఈ నేపథ్యంలో అభివృద్ధికి ఆటంకంగా మారిన అవినీతిపై ప్రజల దృష్టిని ఈ ఉద్యమం మళ్లించగలిగింది. మనం ముందుగా భారతీయులం అన్న స్పృహ కలిగించింది.

మరో అంశం ఈ ఉద్యమం పూర్తిగా గాంధేయ పద్ధతులలో శాంతియుతంగా సాగింది. బంద్‌లు, రాస్తారోకోలు, విధ్వంసకాండ లేకుండా ఉద్యమాలు వుండవనీ, ప్రభుత్వాలు స్పందించవని భావించే కాలంలో ఒక శాంతియుత ఉద్యమం సాగడం, ప్రభుత్వం స్పందించడంతో ఇలాంటి ఉద్యమాల పట్ల ప్రజల్లో విశ్వాసం పాదుకొల్పగలిగింది. దీనికి ప్రధాన కారణం ఈ ఉద్యమానికి నేతృత్వం వహించిన అన్నా హజారే వ్యక్తిత్వం, నైతికబలం గల ఉద్యమం దేనినైనా కదిలిస్తుందని స్పష్టం చేసింది. అలాగే కేవలం సంచలనాలకు స్పందిస్తుందన్న అపవాదు నుండి మీడియా బైటపడి ఇచ్చిన సానుకూల తోడ్పాటు దోహదం చేసింది.

మూడోది ఈ దేశంలో యువత ఈ ఉద్యమంలో ముందున్నది. యువతకు దేశం భవిష్యత్తూ పట్టడం లేదన్న అపప్రధను ఈ ఉద్యమం పటాపంచలు చేసింది. దేశం మీదకి యువత ఆలోచనలు మళ్లితే అది దేశానికి గొప్ప భవిష్యత్తును అందిస్తుంది. అందుకు ఈ ఉద్యమం నాంది పలికింది.

ఇకపోతే రాజకీయాన్ని ద్వేషించే పెడధోరణులు ఈ ఉద్యమంలో పొడసూపాయి ఇది అవాంఛనీయం. అవినీతి నిర్మూలనకి బలమైన చట్టాలు ఎంత అవసరమో స్వచ్ఛమైన రాజకీయమూ అంతే అవసరం. అవినీతి వ్యతిరేక ఉద్యమం అప్పుడు మాత్రమే పూర్తిగా లక్ష్యాన్ని సాధించగలుగుతుంది. అవినీతి రాజకీయాన్ని ద్వేషించాలి గాని మొత్తం రాజకీయాన్నే ద్వేషించడం ప్రమాదకరం. కుళ్లిన రాజకీయానికి మరింత మంచి రాజకీయమే మందుగాని రాజకీయానికి దూరం కావడం మాత్రం కాదు. అందుచేత అవినీతి వ్యతిరేక ఉద్యమం అంతిమంగా అవినీతి రహిత రాజకీయ ఉద్యమం కావాలి. అవినీతి రాజకీయాన్ని ఓడించే ఉద్యమం కావాలి. అప్పుడే ఫలితాలు ప్రజలకి దక్కుతాయి. ■

## సంపాదకవర్గం

డా॥ జయప్రకాష్ నారాయణ్
ప్రధాన సంపాదకులు

డి.వి.వి.యస్. వర్మ
సంపాదకులు

సంపాదక వర్గం
జి. రాజారెడ్డి
బండారు రామ్మోహన్‌రావు
కొంగర గంగాధరరావు
కె.వి. కుటుంబరావు
సి.హెచ్.ఎస్. మాధవరావు

బుక్ & కవర్ డిజైన్ : సునీత ఆరిమిల్లి
డి.టి.పి : జ్యోతి తాటి
ఫోటోలు : ఎన్. సంజీవ్ కుమార్

**మంత్రి కుర్చీలో కూర్చుని ముడుపులు అందుకుంటే బావుండదు కదా!**

**అందుకని ఇలా.........**



Suresh Sawant

indianink.org సౌజన్యంతో...

# కార్టూన్ కార్నర్

**సెల్‌ఫోన్‌ల యుగంలో...**




## రచనలు పంపండి

'లోక్‌సత్తా టైమ్స్' పత్రికలో ప్రచురణ కోసం వ్యాసాలు, గేయాలు, కార్టూన్‌లు, ఉత్తరాలు ఈ కింది చిరునామాకు పంపండి.

**ఎడిటర్, లోక్‌సత్తా టైమ్స్,**
*ఇం.నం. 5-10-180/ఎ&ఎ1,*
*బ్యాంక్ లేన్స్, హిల్‌ఫోర్ట్ రోడ్,*
*హైదరాబాద్ - 500 004,*
*ఫోన్: 040-2323 1818*
loksattatimeslsp@gmail.com

## చందా వివరాలు

*జన రాజకీయ వాణి 'లోక్‌సత్తా టైమ్స్' పత్రిక చందాదారులుగా చేరండి... చేర్పించండి. సంప్రదించవలసిన ఫోన్ నం: 040-2323 1818.*

*విడి ప్రతి : రు. 10 ,*
*ఏడాది చందా : రు. 200*
*మూడేళ్ళ చందా : రు. 500*

*చందా రుసుమును "లోక్‌సత్తా టైమ్స్" ఎకౌంట్ నం: 62007167836 ఎస్.బి.హెచ్., పంజాగుట్ట బ్రాంచ్, హైదరాబాద్ పేరిట ఆన్‌లైన్ క్రెడిట్ చేసి వివరాలను ఇ-మెయిల్ చెయ్యవచ్చు.*

## లోక్‌సత్తా ప్రకటన రేట్లు

| | బ్లాక్ & వైట్, | కలర్ |
|---|---|---|
| 1/8 పేజీ (వి కార్డు) | రూ॥ 1000 | రూ॥ 1500 |
| 1/4 పేజీ | రూ॥ 2000 | రూ॥ 3000 |
| సగం పేజీ | రూ॥ 4000 | రూ॥ 6000 |
| పూర్తి పేజీ | రూ॥ 8000 | రూ॥ 12000 |
| సెంటర్ స్ప్రెడ్ | రూ॥ 12000 | రూ॥ 18000 |
| బ్యాక్‌పేజి | - | రూ॥ 20,000 |
| ఫ్రంట్ ఇన్‌సైడ్ | - | రూ॥ 15000 |
| బ్యాక్ ఇన్‌సైడ్ | - | రూ॥ 12000 |

- ప్రకటన రుసుము Loksatta Times పేరిట హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా చెక్/డిడి రూపంలో పంపగలరు.

# అవినీతిపై అన్నా హజారే పోరుబాట



దేశంలో విశృంఖలంగా పెరిగిపోతున్న అవినీతికి అడ్డుకట్ట వేసేందుకు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న లోక్‌పాల్ బిల్లును సంస్కరించి, స్వయంప్రతిపత్తిగల జనలోక్‌పాల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 5, 2011 నుంచి ప్రముఖ సామాజికవేత్త అన్నాహజారే న్యూఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ఏప్రిల్ 6 నుంచి చేసిన 98 గంటల నిరాహారదీక్ష దేశవ్యాప్తంగా ప్రజల్ని కదిలించింది. కేంద్రప్రభుత్వాన్ని కలవరపరిచింది.

సమాచార హక్కు చట్టం వచ్చాక దేశవ్యాప్తంగా వేళ్లూనుకున్న పౌరసమాజ సంస్థలు కలిసికట్టుగా కదలటంతో ఉద్యమం భారతదేశమంతా ఉవ్వెత్తున ఎగిసింది. దానికితోడు 2జీ స్పెక్ట్రమ్, భూముల పందేరాలు తదితర అనేక కుంభకోణాలపై ఆగ్రహంతో ఉన్న ప్రజలు కదలటం, పెద్దఎత్తున మీడియా సహకరించటంతో అన్నా హజారే దీక్షకు అద్భుత స్పందన లభించింది. ఎవరినోట విన్నా అవినీతికి వ్యతిరేకంగా నిరసన దీక్ష గురించి, లోక్‌పాల్ గురించి చర్చలు వినిపించాయి. అన్నా హజారేకు మద్దతుగా ర్యాలీలు, సత్యాగ్రహాలు వెల్లువెత్తాయి. ప్రభుత్వాలపై తాముంచిన బాధ్యతలను చట్టప్రకారం అమలుచేయకపోతే ఇక సహించబోమని ప్రజలు బలమైన సంకేతాలనిచ్చారు. అన్నాహజారే, మాజీ పోలీస్ అధికారి కిరణ్‌బేడి, సమాచారహక్కు ఉద్యమకారుడు అరవింద్ కేజ్రివాల్, సామాజికవేత్త స్వామి అగ్నివేష్‌లు జనలోక్‌పాల్ బిల్లు కోసం చేపట్టిన ఆందోళనకు జాతీయస్థాయిలో ప్రజాబాహుళ్యం నుంచి అనూహ్య స్పందన రావటంతో సుమారు 100 గంటల్లోనే కేంద్రప్రభుత్వం దిగివచ్చి జనలోక్‌పాల్ బిల్లు ముసాయిదా కమిటీ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. ఇందులో ఐదుగురు ప్రభుత్వం నుంచి, ఐదుగురు పౌరసమాజం నుంచి సభ్యులుగా ఉన్నారు. లోక్‌పాల్‌పై చర్చకు సిద్ధమని, ఆమోద యోగ్యమైన రీతిలో రూపొందించిన లోక్‌పాల్ బిల్లును వర్షాకాల సమావేశాల్లో పార్లమెంటులో ప్రవేశపెడతామని ప్రకటించింది. ఆగస్ట్ 15లోపు బిల్లు ప్రవేశపెట్టకపోతే మళ్ళీ దీక్షకు దిగుతానని అన్నాహజారే స్పష్టం చేశారు. అవినీతిని నిరోధించటానికి లోక్‌పాల్ వ్యవస్థ ఒక్కటే సరిపోకపోయినా, అవినీతిని కట్టడి చేయటంలో ఇది కీలక అడుగు అవుతుందనటంలో సందేహం లేదు.

కొద్దికాలం సైన్యంలో పనిచేసిన అన్నాహజారే (72) తాను పుట్టిపెరిగిన రాలేగావ్ సిద్ధి గ్రామం పరిస్థితుల్ని చూసి చలించిపోయారు. కనీస వసతులు కరవై, మహిళలకు మరుగుదొడ్లు కూడా లేని దుస్థితిని గమనించిన అన్నాహజారే తన గ్రామాన్ని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దాలని సంకల్పించారు. ప్రజల్ని చైతన్యపరిచి గ్రామంలో మద్యం దుకాణాలు లేకుండా

**(తరువాయి 6వ పేజీలో...)**



# భవిష్యత్ తరాల కోసమే అన్నా హజారే దీక్ష

## యువత రాజకీయాలను మార్చాలి... ద్వేషించకూడదు

ప్రముఖ సంఘ సంస్కర్త అన్నా హజారే అవినీతికి వ్యతిరేకంగా చేపట్టిన నిరాహారదీక్షకు మద్దతుగా ఏప్రిల్ 8న ఇందిరాపార్క్ వద్ద ఒక ప్రముఖ ఛానల్ నిర్వహించిన ప్రజాదీక్షకు విశేషస్పందన లభించింది. ఈ దీక్షకు మద్దతుగా లోక్‌సత్తా పార్టీ అధినేత జయప్రకాష్ నారాయణ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అవినీతి మహావృక్షంలా పెరిగిపోయిందని, దానిని కూకటివేళ్లతో పెకలించినప్పుడే పేదరిక నిర్మూలన జరిగి అభివృద్ధి సాధ్యమని అన్నారు. సమాజానికి నాల్గవ స్తంభమైన మీడియా అవినీతి నిర్మూలనపై చురుకైన పాత్ర పోషించడంపై ఆయన హర్షం వ్యక్తంచేశారు. కులమతాలకు, ప్రాంతాలకు అతీతంగా అవినీతిని తరిమికొట్టేందుకు ప్రజలు పెద్దఎత్తున ఉద్యమంలో పాల్గొంటున్నారని అన్నారు.

భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని అన్నా హజారే ఈ దీక్షను మొదలుపెట్టారని, కేవలం స్వార్థం కోసం చేపట్టలేదని ఆయన అన్నారు.

అవినీతిని నిరోధించేందుకు శక్తివంతమైన, స్వతంత్ర ప్రతిపత్తి గల లోక్‌పాల్‌ను ఏర్పాటు చేయాలని సామాజిక యోధుడు అన్నా హజారే చేస్తున్న నిరవధిక దీక్షకు ఉవ్వెత్తున మద్దతు లభించటం హర్షణీయం.



- డా॥ జయప్రకాష్ నారాయణ్

అదేసమయంలో, అవినీతిని ఎదుర్కొవటానికి చిట్కాలు, సర్వరోగ నివారిణిలు ఉండవని ప్రజలు గుర్తించాలని జేపీ విజ్ఞప్తి చేశారు. బలమైన చట్టం అవసరమే గానీ సరిపోదని స్పష్టం చేశారు. దశాబ్దాలపాటు ప్రజాస్వామ్యానికి చేసిన నష్టాన్ని కేవలం ఒక చట్టంతోనో, ఒక కొత్త వ్యవస్థతోనో ప్రక్షాళన చేయవచ్చునుకోవటం అత్యాశేనన్నారు.

రాజకీయాల్ని, రాజకీయ నేతల్ని, రాజకీయ వ్యవస్థల్ని అపహాస్యం చేయటం, ద్వేషించటం తగదని జేపీ ఈ సందర్భంగా యువతను కోరారు. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షింగా జరిగే ఎన్నికల ద్వారా వ్యక్తమైన ప్రజాభిప్రాయమే అత్యంత కీలకమన్నారు. ''రాజకీయాల్ని వ్యతిరేకించటం అంటే మహాత్మా గాంధీ, నెల్సన్‌మండేలా, అంగ్‌శాన్ సూకీలను వ్యతిరేకించటమే. రాజకీయాలలో ఉన్నవారంతా చెడ్డవారు, బైట ఉన్నవారంతా మంచివారు అని సూత్రీకరించటం తప్పుడు భావనేకాకుండా అప్రజాస్వామికం కూడా'' అని జేపీ పేర్కొన్నారు.

యువతీయువకులు తమ నిస్పృహను, నిర్లక్ష్యాన్ని వదిలి కొంత సమయాన్ని కేటాయించి, సమాజ కార్యకలాపాల్లో పాలుపంచుకోవాలని జేపీ కోరారు. యువత నాయకత్వ బాధ్యతను చేపట్టి రాజకీయాల్లో భాగస్వాములు కావాలన్నారు.

(5వ పేజీ తరువాయి...)

## అవినీతిపై అన్నా హజారే పోరుబాట

చేశారు. పంటలను రైతులు తామే అమ్ముకునేందుకు సంఘటిత వ్యవస్థను రూపొందించారు. రాలేగావ్ సిద్ధి గ్రామాన్ని ఒకరిమీద ఆధారపడని స్వీయసమృద్ధిగల గ్రామంగా తీర్చిదిద్దారు.

మరో సభ్యుడు అరవింద్ కేజ్రివాల్ సమాచారహక్కు చట్టం ఉద్యమాన్ని జనంలోకి తీసుకువెళ్ళే కృషిలో భాగం పంచుకుంటున్నారు. సహచట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు దేశమంతా పర్యటిస్తున్నారు. చట్టాన్ని మరింత పదునుగా తయారుచేయాలని, దీనిని పటిష్టంగా అమలు చేయడానికి అవసరమైన నిధులు, నిజాయితీగల ఉద్యోగుల్ని ఏర్పాటు చేయాలని, సమాచార కమిషన్లు స్వేచ్ఛగా, స్వయంప్రతిపత్తితో పనిచేసేలా చూడాలని అరవింద్ అలుపెరగని పోరాటం చేస్తున్నారు.

కిరణ్ బేడీ జైళ్ళ సంస్కరణలు, ఖైదీల సంక్షేమం విషయంలో విశేష కృషి చేశారు. పలు కేసుల్లో శిక్షపడిన ఖైదీలు పరివర్తన చెంది బాధ్యతగల పౌరులుగా తిరిగి సమాజంలోకి ప్రవేశించేలా జైళ్ళలో ఆమె పలు కార్యక్రమాలు అమలుచేశారు. ■

# లోక్‌పాల్ ఈ రూపంలో ..

# వద్దే వద్దు

## అవినీతి నిరోధక బిల్లు - 2009 కీలకమైన పరిష్కారం

## అవినీతిని పెకలించే వ్యవస్థ నిర్మాణానికి పౌరసమాజమే చొరవ తీసుకోవాలి

దేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడిన అన్ని వ్యవస్థలనూ పీల్చి పిప్పి చేస్తూ రాచపుండులా మారిన 'అవినీతి' మరోసారి దేశ 'రాజకీయ యవనిక' మీద ప్రాధాన్యాంశంగా మారింది. ప్రముఖ సామాజికవేత్త అన్నాహజారే చేసిన నిరాహారదీక్ష .. భారతీయ పౌరులు అవినీతిని ఇంకా సహిస్తూనేవుంటే దేశం మనుగడే ప్రశ్నార్థకంలో పడుతుందన్న వాస్తవాన్ని మరోసారి కళ్ళముందు నిలిపింది. ఇవ్వాళ్టి క్రెడిట్ అన్నాహజారేకు దక్కుతుంది. కేంద్రప్రభుత్వం హజారే బృందం ఒత్తిడికి, దేశప్రజల మనోగతానికీ తలవంచింది. కానీ ఇదే అంతిమతీర్పు .. ఇక దేశంలో అవినీతి అనేదే వుండదు అని భావిస్తే మాత్రం అది అమాయకత్వమే అవుతుంది. పౌరసమాజం, ఉద్యమసంస్థల తోపాటు రాజకీయ పార్టీలు కూడా ఖచ్చితంగా ఈ కృషిలో భాగమైనప్పుడు మాత్రమే ఫలితాలొస్తాయని గమనంలో వుంచుకోవాలి.

### జనం మౌనం వెనుక ... ఎందుకింత నిరాసక్తత ?

భిన్న వైరుధ్యాలతో నిండిన భారతీయ సమాజంలో అవినీతి ఇంతగా వేళ్ళూనుకుంటున్నా ఎవరూ దీనిమీద ఎందుకు తిరగబడలేకపోతున్నారు? నిలబడుతున్న కొందరినైనా సమాజం ఎందుకు స్వీకరించ లేకపోతోంది? ఇన్ని 'హైపోథిటికల్' ప్రశ్నలకు సమాధానం కూడా ఎక్కడో లేదు. అవినీతి పెచ్చుమీరడానికి మనం ఏ రాజకీయ వ్యవస్థలో ఉంటున్నామో ఆ రాజకీయ వ్యవస్థలోనే వుంది. ఇలాంటి రాజకీయ వ్యవస్థలను అరవై నాలుగేళ్ళుగా మళ్ళీమళ్ళీ ఎన్నుకుంటూ మనం చూపిస్తున్న నిరాసక్తతలో వుంది.

పౌరులకు దక్కాల్సిన సేవల్లో కనీసం 10శాతం కూడా అందనివ్వకుండా చేస్తున్న అవినీతి పట్ల మనలో చాలా వేదన ఉంది. నిజానికి అవినీతి మన స్వభావంలో లేదు. నిజాయితీలో భారతీయులు ప్రపంచంలో ఇంకెవరికీ తీసిపోరని గతంలో అనేక అంతర్జాతీయ ఏజెన్సీల సర్వేలు నిరూపించాయి. 85 శాతంమంది భారతీయులు తమకు దొరికిన వస్తువుల్ని వాటి సొంతదారులకు చేర్చే ప్రయత్నం చేస్తున్నారని తేలింది. మరి ఇంత నిజాయితీతో వ్యవహరించే మన జనం ఎందుకు అవినీతి దగ్గర లొంగిపోతున్నారు ? ఈ ప్రశ్నకు సమాధానం కూడా చాలా చిన్నదే. మనలో ఎక్కువమంది తక్షణ అవసరాల్లో భాగంగా వేరే గతి లేకనే లంచాలిచ్చి పనులు జరిపించుకుంటున్నాం తప్ప ఉద్దేశపూర్వకంగా చేస్తున్నది కాదు. ఒక చిన్న విషయం కోసం నోరు, చట్టాల్ని ఉపయోగించుకుని ప్రభుత్వాధికారులకు ఎందుకు శత్రువులుగా మారాలనే భావనతో జనం నిరాసక్తంగా వ్యవహరిస్తున్నారు.

ఈ నిస్సహాయ, నిరాశాపూరిత వైఖరి వేగంగా వ్యాపిస్తూ మన ప్రజాస్వామిక వ్యవస్థకు ప్రమాదకరంగా మారుతోంది. మనకు తెలియకుండానే  అవినీతిని భరించే స్థితికి చేరుకుంటున్నాం. అవినీతిని అంతం చేయాలంటే ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ

ఉండకూడదు, ఏదోఒక నియంతృత్వ వ్యవస్థ వస్తేనే అవినీతిని కట్టడి చేయటం సాధ్యం అనే తప్పుడు నమ్మకాన్ని పెంచుకుంటున్నాం. అవినీతిని అంతం చేయటానికి ప్రజాస్వామ్యాన్ని, స్వేచ్ఛను ఎంతమాత్రం కోల్పోవాల్సిన అవసరం లేదు. నిజానికి ప్రజాస్వామ్యం పెరిగినకొద్దీ అవినీతి తగ్గుతుంది. కాబట్టే అవినీతిపరులు ఎప్పుడూ ప్రజాస్వామిక సంస్కరణల్ని తొక్కిపెట్టేందుకు ప్రయత్నిస్తుంటారు. ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించే ప్రతి ప్రయత్నమూ అవినీతిని నియంత్రించేదే అవుతుంది. ప్రజల చేతిలోకి అధికారమే అన్నిటికీ విరుగుడు. ఖచ్చితంగా లోక్‌సత్తా తొలినుంచీ ఇదే చెప్తోంది. రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన ప్రజాపాలనా వ్యవస్థలు ప్రజల సంక్షేమం కోసం మాత్రమే పనిచేయాలన్న మాటకి కట్టుబడి పనిచేస్తోంది. ప్రభుత్వం సరిగ్గా పనిచేయాలంటే పైరులే అధికారాన్ని సొంతం చేసుకోవాలని మౌలికమార్పు రాజకీయాల్లోనే జరగాల్సివుందని లోక్‌సత్తా మాత్రమే చెప్తోంది.

ఇటీవల జరిగిన తమిళనాడు, కేరళ, పాండిచ్చేరి శాసనసభ ఎన్నికలలో రాజకీయ పార్టీలు డబ్బును ఎలా వరదలా పారించాయో మనందరం చూశాం. వందల కోట్ల రూపాయల్ని ఉచిత తాయిలాల పేరుతో, ఇతర రూపాల్లో ఎలా పందేరం చేశారో గమనించాం. కడప జిల్లాలో ఇప్పుడు జరగనున్న ఉప ఎన్నికల్లోనే వంద కోట్ల రూపాయలకు పైగా ఖర్చుచేస్తున్నారంటే ... రాజకీయాల్లో డబ్బు పాత్ర ఎంత తీవ్రస్థాయికి చేరిందో మనం అర్థం చేసుకోవచ్చు. లక్షలు, కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి, గెలిచి, పెట్టిన పెట్టుబడికి పదుల రెట్లు సంపాదిస్తున్నారు. పెరిగిపోతున్న ఈ రాజకీయ అవినీతిని అడ్డుకోవాలంటే ఎన్నికల సంస్కరణలే శరణ్యం. ఎన్నికల సంస్కరణలను సక్రమంగా అమలుచేస్తే రాజకీయ సంస్కరణల అమలు సాధ్యమవుతుంది. లోక్‌సత్తా ఈ దిశగా చేస్తున్న కృషి ఇప్పటి పరిస్థితుల్లో మరింత స్థిరమైన రూపం తీసుకుంటోంది.

## లోక్‌సత్తా రూపొందించిన అవినీతి నిరోధక బిల్లు

అవినీతి మీద నిర్మితమైన మన రాజకీయ వ్యవస్థను మార్చుకుంటేనే అవినీతిని పూర్తిస్థాయిలో అంతం చేయగలం. వ్యవస్థలో జవాబుదారీతనం రాజకీయాల నుంచి మొదలైతేనే వేళ్లూనుకుంటుంది. ఈ దిశగా లోక్‌సత్తా రూపొందించిన అవినీతి నిరోధకచట్టం (ఆంధ్రప్రదేశ్)–2009 బిల్లు పాశుపతాస్త్రంలా పనిచేస్తుంది. అవినీతిని అన్నిస్థాయిల్లో అంతంచేసేందుకు 166వ న్యాయకమిషన్‌లోని, 2వ పాలనాసంస్కరణల 4వ నివేదికలోని సిఫార్సుల్ని, మార్గదర్శకాల్ని, సూచనల్ని కలుపుకుని, అవినీతి నిర్మూలనకు అన్నికోణాలలో లోతుగా ఆలోచించి లోక్‌సత్తా ఈ బిల్లుని రూపొందించింది.

అవినీతిని నిరోధించే లక్ష్యంతో ఏర్పాటైన ఏసీబీ లాంటి వ్యవస్థలు కూడా రాజకీయ ప్రత్యర్థుల మీద కక్షసాధింపు చర్యలకు అధికారపార్టీ చేతిలో ఆయుధాలుగా ఉపయోగపడుతున్నాయి. ఇప్పటిదాకా ఏసీబీ రాజకీయం పడగనీడలో నిస్సహాయంగా, అస్వతంత్రంగా ఉంది. అందులో అధికారుల నియామకాలు, బదిలీలు, అవినీతిపరులపై పరిశోధనలకి అనుమతులు– ఇవన్నీ ప్రభుత్వం చేతుల్లోనే ఉన్నాయి. లోకాయుక్తని చట్టబద్ధంగా ఏర్పాటుచేసినా, దాన్ని చాలా బలహీనం చేసి కోరలుపీకిన పాములా తయారుచేశారు. లోక్‌సత్తా ప్రతిపాదిస్తున్న చట్టంలో ఏసీబీకి పూర్తి స్వతంత్రప్రతిపత్తి కోసం ఏర్పాట్లున్నాయి. ఆ సంస్థలోని ఉన్నతాధికారులందరినీ ముఖ్యమంత్రి, స్పీకరు, ప్రధాన న్యాయమూర్తి, లోకాయుక్త సభ్యులు, ప్రతిపక్ష నాయకుడు– వీరితో కూడిన సంఘం నియమిస్తుంది. ఏసీబీ లోకాయుక్త పర్యవేక్షణలో నడుస్తుంది. ఒకసారి అధికారులని ఏసీబీలో నియమించాక

### లోక్‌పాల్ బిల్లును చించేసిన లోక్‌సత్తా

*అవినీతిని కట్టడి చేసేందుకు ప్రభుత్వం రూపొందించిన లోక్‌పాల్ బిల్లు కోరల్లేనిదని, దీనివల్ల ఎలాంటి ఫలితం వుండదంటూ ఈ ఏడాది జనవరి 30న గాంధీ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో 'ఇండియా ఎగైనెస్ట్ కరప్షన్' సంస్థ నిర్వహించిన ర్యాలీలో డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ లోక్‌పాల్ బిల్లును చింపేసి తన తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. దుర్మార్గపు ప్రభుత్వాలు, బలహీన చట్టాలు, నీతి లేని రాజకీయం వల్లే దేశంలో అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోతోందన్నారు. మంచిని సుసాధ్యం చేయడం, చెడును అసాధ్యం చేయడమే ప్రభుత్వాల బాధ్యత అన్న సత్యాన్ని విస్మరించారని, అవినీతి అంతానికి నైతిక రాజకీయాలు మాత్రమే మార్గమని చెప్పారు.*



వారిమీద ప్రభుత్వానికి ఏ పెత్తనమూ ఉండదు. అవినీతి కేసుల పరిశోధనలో వారికి పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. అలాగే ఈ బిల్లు ప్రకారం, అవినీతికి పాల్పడుతూ రెడ్‌హ్యాండెడ్‌గా దొరికినప్పుడు లేదా ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలు ఎదుర్కొంటున్నప్పుడు అవినీతిపై నిర్దోషిత్వాన్ని నిరూపించు కోవాల్సిన బాధ్యత ఆరోపణలు ఎదుర్కొన్న ప్రజాసేవకుడి మీదే ఉంటుంది. విచారణ సమయంలో వారి ఆస్తుల్ని సీజ్ చేయవచ్చు. దోషులుగా తేలితే ఆ ప్రజాసేవకుల ఆస్తుల్ని జప్తుచేయవచ్చు. వీటన్నిటితోపాటు కేవలం అవినీతి కేసుల విచారణ కోసం ప్రతి జిల్లాలో ఒక ప్రత్యేక కోర్టు ఏర్పాటవుతుంది. హైదరాబాద్ లాంటి మహానగరాల్లో నాలుగైదు కోర్టులుంటాయి. ఫలితంగా అవినీతి కేసులు సాధ్యమైనంత త్వరగా పరిష్కారమై ప్రజల ఆశలకు అనుగుణమైన పరిపాలన ప్రక్రియ మరింత వేగవంతమవుతుంది. శాఖాపరమైన క్రమశిక్షణ, జీఏడీ విచారణ, విజిలెన్స్‌వంటివన్నీ లోకాయుక్త పరిధిలోకే వస్తాయి. అయితే అవినీతిపై చర్యల పేరుమీద పట్టుబడుతున్నవారంతా చిన్న అధికారులేనని, పెద్దచేపలు ఎప్పుడూ క్షేమంగానే ఉంటున్నాయని, ఉన్నతస్థాయి అవినీతిపరులు తమ చేతికి మట్టి అంటకుండా తప్పించుకుంటున్నారని మనం గుర్తించాలి. ఈ లోపాల్ని సరిచేసి, పకడ్బందీగా ఈ బిల్లును లోక్‌సత్తా రూపొందించింది. ఈ బిల్లు అమలైతే, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పంచాయతీలు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో ఎన్నికైన సభ్యులు అందరూ ప్రజాసేవకుల పరిధిలోకి నిర్దిష్టంగా వస్తారు. అవినీతి నిరోధక చట్టం నిబంధనలన్నీ వీరికి వర్తిస్తాయి. దీనివల్ల తొలిసారిగా వారి మీద చట్టబద్ధ నియంత్రణ అమలులోకి వస్తుంది. ఫలితంగా రాజకీయ పార్టీలు, ఆ పార్టీల నేతల అక్రమాస్తుల వ్యవహారాలు బయటికొస్తాయి.

## ముందుకు రాని పార్టీలు

అవినీతి నిరోధక చట్టం బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టే సందర్భంలో మన సంప్రదాయ పార్టీల డొల్లతనం బయటపడింది. తాము అవినీతికి ఏ స్థాయిలోనైనా వ్యతిరేకమని బల్లగుద్ది చెప్పే రాజకీయ పక్షాల్లో ఏ ఒక్కటీ ఈ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టడానికి మద్దతునివ్వలేదు. దీనిని లోక్‌సత్తా ప్రతిపాదిత బిల్లుగా కాకుండా అఖిలపక్షం తరపున ప్రవేశపెడదామని కోరినా కూడా మన సంప్రదాయ రాజకీయపార్టీలేవీ స్పందించలేదు. ఆఖరికి ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం కూడా మౌనం పాటించి తన వ్యతిరేకతను తెలియజేసింది. కానీ ఎవరు మద్దతిచ్చినా, ఇవ్వకున్నా, ఏ పార్టీ కూడా ముందుకు రాకపోయినా దీనిని ప్రయివేటు బిల్లుగానైనా శాసనసభలో ప్రవేశపెడతామని కూడా లోక్‌సత్తా స్పష్టంగా చెప్పింది.

## పలు సందర్భాల్లో

2-జీ స్పెక్ట్రం లైసెన్సుల్ని రద్దు చేయాలని ఎన్నికల కమిషన్ మాజీ కమిషనర్ లింగ్డో, గోపాలస్వామి, రెబీరో, కృష్ణమూర్తి, అడ్మిరల్ తహిల్యాని తదితర జాతీయస్థాయిలో పేరొందిన నిజాయతీపరులైన ప్రముఖులతో లోక్‌సత్తా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

అవినీతి నిరోధక చట్టానికి సమగ్ర సవరణ చేయాలనే డిమాండ్‌తో ప్రధానమంత్రి వద్దకు ప్రతినిధి బృందాన్ని తీసుకెళ్లేందుకు కూడా లోక్‌సత్తా చొరవ తీసుకుంటోంది.

లోకాయుక్త సిఫార్సుల పట్ల కర్ణాటక ప్రభుత్వం అనుసరిస్తున్న అనుచిత వైఖరికి నిరసనగా కర్ణాటక లోకాయుక్త జస్టిస్ సంతోష్ హెగ్డే రాజీనామా చేసిన సందర్భంలో కూడా లోక్‌సత్తా తీవ్రంగా స్పందించింది.

## మీరూ ముందుకు రండి ..

అవినీతి నిర్మూలన అనేది కేవలం రాజకీయ పార్టీలతో, ఎన్‌జీవోలకు సంబంధించిన వ్యవహారంగా కాకుండా పౌరసమాజం కీలకపాత్ర పోషించాల్సిన అవసరంగా ప్రజలు గుర్తించాలి. అవినీతిపై ఎలా గట్టి పోరాటం చేయాలి, ఎలా నిరోధించాలి అనే అంశాలపై ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయడం కోసం లోక్‌సత్తా అన్ని జిల్లాల్లో కూడా రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించాలని లోక్‌సత్తా కార్యకర్తలు, అభిమానులు, పౌరసమాజానికి పార్టీ విజ్ఞప్తి చేస్తోంది. ■

### ఏప్రిల్ 24న ఢిల్లీలో లోక్‌సత్తా రౌండ్‌టేబుల్ సమావేశం

*పటిష్టమైన, స్వతంత్ర ప్రతిపత్తిగల లోక్‌పాల్ బిల్లు సాధన కోసం లోక్‌సత్తా పార్టీ ఇంకో విశేషమైన చొరవ తీసుకుంది. ఏప్రిల్ 24న న్యూఢిల్లీలో జాతీయస్థాయిలో ఒక రౌండ్‌టేబుల్ సమావేశాన్ని ఏర్పాటుచేసింది. అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్న పలువురు వ్యక్తులు, ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్, సెంటర్ ఫర్ మీడియాస్టడీస్ వంటి సంస్థలు, న్యాయకోవిదులు, విజిలెన్స్ కమిషన్, భారత ఎన్నికల కమిషన్‌లో పనిచేసి పదవీ విరమణ పొందినవారు పాల్గొననున్నారు. ఈ సమావేశం జనలోక్‌పాల్ సాధనలో మరో కీలకమైన మెట్టు కానుంది. ప్రపంచంలోని పలు దేశాల్లో అవినీతి నిరోధానికి తీసుకుంటున్న చర్యలు, అందుకు ఆయా దేశాలు చేసిన ఏర్పాట్లను పరిశీలించడంతోపాటు భారత్‌లోని పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని బలమైన లోక్‌పాల్‌లో స్పష్టంగా ఎటువంటి ఏర్పాట్లుండాలో ఈ సమావేశంలో ఏకాభిప్రాయం సాధించే ప్రయత్నం జరగనుంది.*




# జన భారతం

## 121,01,93,422

కొత్త శతాబ్దంలో దేశం చైతన్య వంతమవుతోంది. జనాభా నియంత్రణ విషయంలో పురోగమిస్తోంది. మహిళల పట్ల మన వైఖరి కొంత మెరుగువుతోంది. చదువు ప్రాముఖ్యతను గుర్తించటంలోనూ మన సమాజం మేల్కొంటోంది. ఫలితంగా ఈ రంగాల్లో 2001 నాటి కంటే 2011 నాటికి కొంత సానుకూల ఫలితాలు కనిపిస్తున్నాయి. '2011 జనాభా గణన' గణాంకాలు ఈ సరికొత్త అంశాలను తెర మీదికి తెచ్చాయి.

### జనాభా వృద్ధి రేటు తగ్గింది.

- 2001 జనాభా లెక్కలతో పోలిస్తే 2011 నాటికి మన దేశ జనాభా 18.1 కోట్లు పెరిగింది.
- 2001-11 దశాబ్ద కాలంలో 17.64 శాతం జనాభా వృద్ధి రేటు నమోదైంది. ఇందులో పురుషుల వృద్ధి 17.19%, మహిళల వృద్ధి 18.12 శాతం. 1911-1921వ దశాబ్దాన్ని మినహాయిస్తే ఇప్పటి వరకూ అతి తక్కువ జనాభా వృద్ధిరేటు నమోదైన తొలి దశాబ్దం ఇదే (2001-2011)
- దేశంలో జనాభా పరంగా తొలి ఆరుస్థానాల్లో నిలిచిన రాష్ట్రాల్లో జనాభావృద్ధిరేటు 1991-2001 మధ్యకాలంతో పోలిస్తే 2001-2011 మధ్యకాలంలో గణనీయంగా తగ్గటం విశేషం.
- దేశ జనాభాలో 85 శాతాన్ని ఆక్రమించిన 25 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో వార్షిక జనాభా వృద్ధి రేటు 2 శాతం కంటే తక్కువగా ఉంది.

### మెరుగు

- 2001తో పోలిస్తే అక్షరాస్యత 64.83 నుంచి 74.04 శాతానికి చేరి 9.21 వృద్ధిరేటు నమోదు చేయటం మంచి పరిణామం.
- అక్షరాస్యత విషయంలో 2001-11మధ్య కాలంలో 38.82 శాతం వృద్ధి నమోదు అయింది. పురుషుల్లో 31.98 శాతం, మహిళల్లో 49.10 శాతం మంది అక్షరాస్యులు పెరిగారు.
- ప్రస్తుతం 7 ఏళ్లకు పైబడిన వారిలో అక్షరాస్యుల శాతం 74 శాతం.

### పిల్లలు తగ్గుతున్నారు!

- 2001-2011 జనాశా లెక్కల్లో 0-6 వయస్సుగల పిల్లల వృద్ధిరేటు 3.08 తగ్గింది. ఇందులో మగపిల్లల వృద్ధి 2.42 శాతం తగ్గగా, ఆడపిల్లల వృద్ధి రేటు 3.80 శాతం మేర తగ్గింది.
- మొత్తం జనాభాలో 016 వయస్సుగల పిల్లల సంఖ్య 2001లో 15.9 శాతం కాగా 2011 నాటికి అది 13.1 శాతానికి తగ్గింది. అంటే 2.8 పాయింట్లు తగ్గుముఖం పట్టింది.
- 0-6 వయస్సు పిల్లలు ఉత్తరప్రదేశ్‌లో 2.97 కోట్లు, బీహార్‌లో 1.86, మహారాష్ట్రలో 1.28, మధ్యప్రదేశ్‌లో 1.05, రాజస్థాన్‌లో 1.05 కోట్ల మంది ఉన్నారు. దేశం మొత్తం మీద ఈ రాష్ట్రాల్లో ఉన్న పిల్లల సంఖ్య 52 శాతం. ■

# భారతదేశం జనాభా వివరాలు

| State /UT Code | India/State/ Union Territory # | Total population Persons | Males | Females | Sex ratio (females per 1000 males) | Density (Per sq.km) | Decadal growth rate |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| | **INDIA** | **1,210,193,422** | **623,724,248** | **586,469,174** | **940** | **382** | **17.64** |
| 01 | Jammu & Kashmir | 12,548,926 | 6,665,561 | 5,883,365 | 883 | 124 | 23.71 |
| 02 | Himachal Pradesh | 6,856,509 | 3,473,892 | 3,382,617 | 974 | 123 | 12.81 |
| 03 | Punjab | 27,704,236 | 14,634,819 | 13,069,417 | 893 | 550 | 13.73 |
| 04 | Chandigarh # | 1,054,686 | 580,282 | 474,404 | 818 | 9,252 | 17.10 |
| 05 | Uttarakhand | 10,116,752 | 5,154,178 | 4,962,574 | 963 | 189 | 19.17 |
| 06 | Haryana | 25,353,081 | 13,505,130 | 11,847,951 | 877 | 573 | 19.90 |
| 07 | NCT of Delhi # | 16,753,235 | 8,976,410 | 7,776,825 | 866 | 11,297 | 20.96 |
| 08 | Rajasthan | 68,621,012 | 35,620,086 | 33,000,926 | 926 | 201 | 21.44 |
| 09 | Uttar Pradesh | 199,581,477 | 104,596,415 | 94,985,062 | 908 | 828 | 20.09 |
| 10 | Bihar | 103,804,637 | 54,185,347 | 49,619,290 | 916 | 1,102 | 25.07 |
| 11 | Sikkim | 607,688 | 321,661 | 286,027 | 889 | 86 | 12.36 |
| 12 | Arunachal Pradesh | 1,382,611 | 720,232 | 662,379 | 920 | 17 | 25.92 |
| 13 | Nagaland | 1,980,602 | 1,025,707 | 954,895 | 931 | 119 | -0.47 |
| 14 | Manipur | 2,721,756 | 1,369,764 | 1,351,992 | 987 | 122 | 18.65 |
| 15 | Mizoram | 1,091,014 | 552,339 | 538,675 | 975 | 52 | 22.78 |
| 16 | Tripura | 3,671,032 | 1,871,867 | 1,799,165 | 961 | 350 | 14.75 |
| 17 | Meghalaya | 2,964,007 | 1,492,668 | 1,471,339 | 986 | 132 | 27.82 |
| 18 | Assam | 31,169,272 | 15,954,927 | 15,214,345 | 954 | 397 | 16.93 |
| 19 | West Bengal | 91,347,736 | 46,927,389 | 44,420,347 | 947 | 1,029 | 13.93 |
| 20 | Jharkhand | 32,966,238 | 16,931,688 | 16,034,550 | 947 | 414 | 22.34 |
| 21 | Orissa | 41,947,358 | 21,201,678 | 20,745,680 | 978 | 269 | 13.97 |
| 22 | Chhattisgarh | 25,540,196 | 12,827,915 | 12,712,281 | 991 | 189 | 22.59 |
| 23 | Madhya Pradesh | 72,597,565 | 37,612,920 | 34,984,645 | 930 | 236 | 20.30 |
| 24 | Gujarat | 60,383,628 | 31,482,282 | 28,901,346 | 918 | 308 | 19.17 |
| 25 | Daman & Diu # | 242,911 | 150,100 | 92,811 | 618 | 2,169 | 53.54 |
| 26 | Dadra & Nagar Haveli # | 342,853 | 193,178 | 149,675 | 775 | 698 | 55.50 |
| 27 | Maharashtra | 112,372,972 | 58,361,397 | 54,011,575 | 925 | 365 | 15.99 |
| 28 | Andhra Pradesh | 84,665,533 | 42,509,881 | 42,155,652 | 992 | 308 | 11.10 |
| 29 | Karnataka | 61,130,704 | 31,057,742 | 30,072,962 | 968 | 319 | 15.67 |
| 30 | Goa | 1,457,723 | 740,711 | 717,012 | 968 | 394 | 8.17 |
| 31 | Lakshadweep # | 64,429 | 33,106 | 31,323 | 946 | 2,013 | 6.23 |
| 32 | Kerala | 33,387,677 | 16,021,290 | 17,366,387 | 1,084 | 859 | 4.86 |
| 33 | Tamil Nadu | 72,138,958 | 36,158,871 | 35,980,087 | 995 | 555 | 15.60 |
| 34 | Puducherry # | 1,244,464 | 610,485 | 633,979 | 1,038 | 2,598 | 27.72 |
| 35 | Andaman & Nicobar Islanc | 379,944 | 202,330 | 177,614 | 878 | 46 | 6.68 |

## దేశ జనాభా ముఖ చిత్రం

| | | |
|---|---|---|
| మొత్తం జనాభా | : | 121,01,93,422 |
| పురుషులు | : | 62,37,24,248 |
| మహిళలు | : | 58,64,69,174 |
| 2001–11 | | |
| దశాబ్ది వృద్ధి | : | 18,14,55,986 (17.64%) |
| పురుషులు | : | 9,15,01,158 (17.19%) |
| మహిళలు | : | 8,99,54,828 (18.12%) |

## దేశ జనాభా తీరుతెన్నులు

| | 2001 | 2011 |
|---|---|---|
| అక్షరాస్యులు | 86,49,00,041 | 1,05,14,04,135 |
| పిల్లల సంఖ్య | 16,38,37,395 | 15,87,89,287 |
| ప్రతి వెయ్యిమంది పురుషులకు స్త్రీలు | 933 | 940 |
| ప్రతి వెయ్యిమంది బాలురకు బాలికలు | 927 | 914 |
| జనసాంద్రత(చ.కి.మీ.) | 325 | 382 |

# వృద్ధి రేటు తగ్గిన రాష్ట్ర జనాభా




ప్రస్తుతం మన రాష్ట్ర మొత్తం జనాభా 8 కోట్ల 46 లక్షల 65వేల 533. వీరిలో పురుషులు 4 కోట్ల 25 లక్షల 9వేల 881 మంది కాగా, మహిళలు 4 కోట్ల 21 లక్షల 55వేల 652 మంది ఉన్నారు.

**- పదేళ్లలో రాష్ట్ర జనాభా 11.10 శాతం పెరుగుదల**

**- కేరళ, గోవా తరవాత అతి తక్కువ జనాభా వృద్ధి రేటు**

రాష్ట్ర జనాభా గత పదేళ్లలో కేవలం 84,55,526 మాత్రమే పెరిగింది. దేశంలోని రాష్ట్రాల న్నింటితో పోలిస్తే కేరళ, గోవాల తర్వాత ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే ఇంత తక్కువ జనాభా వృద్ధి రేటు నమోదైంది. 2011 జన గణన వివరాలు ఎన్నో ఆసక్తికరమైన అంశాలను వెల్లడిస్తున్నాయి. 1991-2001 దశాబ్దంతో పోలిస్తే ప్రస్తుత 2001-2011 దశాబ్దంలో రాష్ట్ర జనాభా కేవలం 11.10 శాతం మాత్రమే పెరిగింది.

## 2010-11 జనాభా లెక్కల ముఖ్యంశాలు...

- రాష్ట్రంలోకెల్ల అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో గత పదేళ్లలో జనాభా వృద్ధి రేటు 48.15 శాతం ఉంది. దీని తరవాత స్థానాల్లో మహబూబ్‌నగర్ 15.03, కర్నూలు 14.65 ఉన్నాయి.
- అతి తక్కువ వృద్ధి రేటు పశ్చిమ గోదావరిలో 3.45 శాతం నమోదుకాగా దీని తరువాత స్థానాల్లో విజయనగరం 4.16, హైదరాబాద్ రెవిన్యూ జిల్లా 4.71 ఉన్నాయి.
- రాష్ట్ర రాజధాని చుట్టుపక్కల నివసించే వారి సంఖ్య గణనీయంగా పెరగడంతో రంగారెడ్డి జిల్లాలో వృద్ధిరేటు అత్యధికంగా కనిపిస్తోంది.
- మెదక్ కూడా హైదరాబాద్‌లో కలసి ఉండటం వల్ల ఈ జిల్లాలోనూ జనాభా వృద్ధి రేటు రాష్ట్ర సగటుకన్నా అధికంగా 13.55 శాతం ఉంది.
- జనాభా వృద్ధి రేటు రాష్ట్ర సగటుకన్నా 16 జిల్లాల్లో తక్కువగా ఉంటం గమనార్హం.
- కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు భారీగా విజయవంతం అవుతూఒక్కరు లేదా ఇద్దరు పిల్లలు చాలన్న భావన బాగా పెరగడం కూడా వృద్ధి రేటు అదుపులో ఉందని అంచనా.
- రాష్ట్రంలో జన సాంద్రతను పరిశీలిస్తే... చదరపు కిలోమీటరు (చ.కి.మీ)కు సగటున నివసించేవారి సంఖ్య 2001లో 277కాగా ఇప్పుడు 308కి పెరిగింది.
- జనసాంద్రతలో హైదరాబాద్ జిల్లా అగ్రస్థానంలో ఉంది. ఇక్కడ చ.కి.మీ.కు 18.480 మంది ఉండగా తరవాతి స్థానాల్లో రంగారెడ్డి 707, కృష్ణా 519ర జిల్లాలున్నాయి.
- అదిలాబాద్ జిల్లాలో జనసాంద్రత అతి తక్కువగా ఉంది. ఇక్కడి చ.కి.మీకు 170 మంది నివసిస్తుండగా కాగా తరవాతి స్థానాల్లో ఖమ్మం 175, కడప188 జిల్లాలున్నాయి.

## 7.3 శాతం పెరిగిన అక్షరాస్యత

రాష్ట్రంలో గత పదేళ్లలో అక్షరాస్యత 7.30 శాతం పెరిగింది. 2001లో 60.47 శాతముండగా ఇప్పుడు 67.77కు పెరిగింది.

**ఏడేళ్లకు పైగా వయసున్న వారిలో చదవడం, రాయడం వచ్చిన, వచ్చిన వారిని అక్షరాస్యులుగా గుర్తించారు. ఈ లెక్కల**

(తరువాయి 14వ పేజీలో..)

# ఆంధ్రప్రదేశ్ జనాభా సమగ్ర స్వరూపం..

| క్ర.సం. | జిల్లా | జనాభా - 2011 | | | దశాబ్ద వృద్ధి రేటు | | లింగ నిష్పత్తి | | జనసాంద్రత | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | మొత్తం | పురుషులు | స్త్రీలు | 1991-01 | 2001-11 | 2001 | 2011 | 2001 | 2011 |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| | ఆంధ్రప్రదేశ్ | 84665533 | 42509881 | 42155652 | 14.59 | 11.10 | 978 | 992 | 277 | 308 |
| 01 | ఆదిలాబాద్ | 2737738 | 1366964 | 1370774 | 19.47 | 10.04 | 989 | 1003 | 154 | 170 |
| 02 | నిజామాబాద్ | 2552073 | 1252191 | 1299882 | 15.12 | 8.80 | 1017 | 1038 | 295 | 321 |
| 03 | కరీంనగర్ | 3811738 | 1897068 | 1914670 | 14.96 | 9.16 | 998 | 1009 | 295 | 322 |
| 04 | మెదక్ | 3031877 | 1524187 | 1507690 | 17.64 | 13.55 | 974 | 989 | 275 | 313 |
| 05 | హైదరాబాద్ | 4010238 | 2064359 | 1945879 | 21.74 | 4.71 | 933 | 943 | 17649 | 18480 |
| 06 | రంగారెడ్డి | 5296396 | 2708694 | 2587702 | 40.09 | 48.15 | 944 | 955 | 477 | 707 |
| 07 | మహబూబ్‌నగర్ | 4042191 | 2046247 | 1995944 | 14.20 | 15.03 | 972 | 975 | 191 | 219 |
| 08 | నల్గొండ | 3483648 | 1758061 | 1725587 | 13.88 | 7.26 | 966 | 982 | 228 | 245 |
| 09 | వరంగల్ | 3522644 | 1766257 | 1756387 | 15.15 | 8.52 | 973 | 994 | 253 | 274 |
| 10 | ఖమ్మం | 2798214 | 1391936 | 1406278 | 16.39 | 8.50 | 975 | 1010 | 161 | 175 |
| 11 | శ్రీకాకుళం | 2699471 | 1340430 | 1359041 | 9.33 | 6.38 | 1014 | 1014 | 435 | 462 |
| 12 | విజయనగరం | 2342868 | 1161913 | 1180955 | 6.55 | 4.16 | 1009 | 1016 | 344 | 358 |
| 13 | విశాఖపట్టణం | 4288113 | 2140872 | 2147241 | 16.66 | 11.89 | 985 | 1003 | 343 | 384 |
| 14 | తూర్పుగోదావరి | 5151549 | 2569419 | 2582130 | 7.93 | 5.10 | 993 | 1005 | 454 | 477 |
| 15 | పశ్చిమగోదావరి | 3934782 | 1963184 | 1971598 | 8.13 | 3.45 | 991 | 1004 | 491 | 508 |
| 16 | కృష్ణా | 4529009 | 2268312 | 2260697 | 13.22 | 8.15 | 978 | 997 | 480 | 519 |
| 17 | గుంటూరు | 4889230 | 2441128 | 2448102 | 8.72 | 9.50 | 984 | 1003 | 392 | 429 |
| 18 | ప్రకాశం | 3392764 | 1712735 | 1680029 | 10.88 | 10.90 | 971 | 981 | 174 | 192 |
| 19 | శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు | 2966082 | 1493254 | 1472828 | 11.55 | 11.15 | 984 | 986 | 204 | 227 |
| 20 | వైఎస్సార్ కడప | 2884524 | 1454136 | 1430388 | 14.78 | 10.87 | 974 | 984 | 169 | 188 |
| 21 | కర్నూలు | 4046601 | 2040101 | 2006500 | 18.72 | 14.65 | 965 | 984 | 200 | 229 |
| 22 | అనంతపురం | 4083315 | 2064928 | 2018387 | 14.34 | 12.16 | 958 | 977 | 190 | 213 |
| 23 | చిత్తూరు | 4170468 | 2083505 | 2086963 | 14.86 | 11.33 | 982 | 1002 | 247 | 275 |

★ లింగ నిష్పత్తి (వెయ్యి మంది పురుషులకు ఉన్న మహిళలు)

## వివిధ రాష్ట్రాలలో అక్షరాస్యులు

(0-6 వయస్సు దాటిన జనాభాలో శాతం)

| | | మొత్తం | పురుషులు, | స్త్రీలు |
|---|---|---|---|---|
| | INDIA | 74.04 | 82.14 | 65.46 |
| 01 | Jammu & Kashmir | 68.74 | 78.26 | 58.01 |
| 02 | Himachal Pradesh | 83.78 | 90.83 | 76.60 |
| 03 | Punjab | 76.68 | 81.48 | 71.34 |
| 04 | Chandigarh # | 86.43 | 90.54 | 81.38 |
| 05 | Uttarakhand | 79.63 | 88.33 | 70.70 |
| 06 | Haryana | 76.64 | 85.38 | 66.77 |
| 07 | NCT of Delhi # | 86.34 | 91.03 | 80.93 |
| 08 | Rajasthan | 67.06 | 80.51 | 52.66 |
| 09 | Uttar Pradesh | 69.72 | 79.24 | 59.26 |
| 10 | Bihar | 63.82 | 73.39 | 53.33 |
| 11 | Sikkim | 82.20 | 87.29 | 76.43 |
| 12 | Arunachal Pradesh | 66.95 | 73.69 | 59.57 |
| 13 | Nagaland | 80.11 | 83.29 | 76.69 |
| 14 | Manipur | 79.85 | 86.49 | 73.17 |
| 15 | Mizoram | 91.58 | 93.72 | 89.40 |
| 16 | Tripura | 87.75 | 92.18 | 83.15 |
| 17 | Meghalaya | 75.48 | 77.17 | 73.78 |
| 18 | Assam | 73.18 | 78.81 | 67.27 |
| 19 | West Bengal | 77.08 | 82.67 | 71.16 |
| 20 | Jharkhand | 67.63 | 78.45 | 56.21 |
| 21 | Orissa | 73.45 | 82.40 | 64.36 |
| 22 | Chhattisgarh | 71.04 | 81.45 | 60.59 |
| 23 | Madhya Pradesh | 70.63 | 80.53 | 60.02 |
| 24 | Gujarat | 79.31 | 87.23 | 70.73 |
| 25 | Daman & Diu # | 87.07 | 91.48 | 79.59 |
| 26 | Dadra & Nagar Haveli # | 77.65 | 86.46 | 65.93 |
| 27 | Maharashtra | 82.91 | 89.82 | 75.48 |
| 28 | Andhra Pradesh | 67.66 | 75.56 | 59.74 |
| 29 | Karnataka | 75.60 | 82.85 | 68.13 |
| 30 | Goa | 87.40 | 92.81 | 81.84 |
| 31 | Lakshadweep # | 92.28 | 96.11 | 88.25 |
| 32 | Kerala | 93.91 | 96.02 | 91.98 |
| 33 | Tamil Nadu | 80.33 | 86.81 | 73.86 |
| 34 | Puducherry # | 86.55 | 92.12 | 81.22 |
| 35 | Andaman & Nicobar Island | 86.27 | 90.11 | 81.84 |

## రాష్ట్రంలో వివిధ జిల్లాలలో అక్షరాస్యులు

| జిల్లాలు | అక్షరాస్యత(శాతం) | | |
|---|---|---|---|
| | మొత్తం | పురుషులు | మహిళలు |
| ఆదిలాబాద్ | 61.55 | 71.22 | 51.99 |
| నిజామాబాద్ | 62.25 | 72.66 | 52.33 |
| కరీంనగర్ | 64.87 | 74.72 | 55.18 |
| మెదక్ | 62.53 | 72.50 | 52.49 |
| హైదరాబాద్ | 80.96 | 83.35 | 78.42 |
| రంగారెడ్డి | 78.05 | 84.00 | 71.82 |
| మహబూబ్‌నగర్ | 56.06 | 66.27 | 45.65 |
| నల్లగొండ | 65.05 | 74.93 | 55.05 |
| వరంగల్ | 66.16 | 75.91 | 56.45 |
| ఖమ్మం | 65.46 | 73.20 | 57.85 |
| శ్రీకాకుళం | 62.30 | 72.25 | 52.56 |
| విజయనగరం | 59.49 | 69.04 | 50.16 |
| విశాఖపట్టణం | 67.70 | 75.47 | 60.00 |
| తూర్పుగోదావరి | 71.35 | 74.91 | 67.82 |
| పశ్చిమగోదావరి | 74.32 | 77.63 | 71.05 |
| కృష్ణా | 74.37 | 79.13 | 69.62 |
| గుంటూరు | 67.99 | 75.40 | 60.64 |
| ప్రకాశం | 63.53 | 73.53 | 53.40 |
| నెల్లూరు | 69.15 | 75.93 | 62.30 |
| వైఎస్ఆర్ | 67.88 | 78.41 | 57.26 |
| కర్నూలు | 61.13 | 71.36 | 50.81 |
| అనంతపురం | 64.28 | 74.09 | 54.31 |
| చిత్తూరు | 72.36 | 81.15 | 63.65 |
| ఆంధ్రప్రదేశ్ | **67.66** | **75.56** | **59.74** |

**(14వ పేజీ తరువాయి)**

**ప్రకారం చూస్తే...**

2001లో పురుషుల్లో చదువుకున్న వారు 70.32 శాతముండగా ఇప్పుడు 75.56కు పెరిగింది. మహిళల్లో 50.43 నుంచి 59.74శాతానికి పెరిగింది.

అక్షరాస్యులు హైదరాబాద్ జిల్లాలో అధికంగా 80.96శాతం కాగా తరవాతి స్థానాల్లో రంగారెడ్డి 78.05, కృష్ణా 74.37 ఉన్నాయి.

అతి తక్కువ అక్షరాస్యత మహబూబ్‌నగర్ జిల్లా 56.06 శాతంతో అట్టడుగున ఉండగా, దీని తరవాతి స్థానాల్లో విజయనగరం 59.49, కర్నూలు 61.13 ఉన్నాయి. ■

# ఆంధ్రప్రదేశ్‌లో విద్య, వైద్యం తీసికట్టు





- ఖర్చులో మనకంటే మిగతా రాష్ట్రాలు భేష్
- జాతీయ సగటు కన్నా ఇక్కడే తక్కువ
- 28 రాష్ట్రాల బడ్జెట్లపై ఆర్‌బీఐ అధ్యయనం

భారీ బడ్జెట్లంటూ మన రాష్ట్ర ప్రభుత్వం ఏటా ఊదరగొడుతుంది. కానీ అతి ముఖ్యమైన విద్య, వైద్య రంగాలపై ఖర్చు మిగతా రాష్ట్రాలతో పోలిస్తే మన దగ్గర బాగా తక్కువగా ఉంటోంది. భారతీయ రిజర్వ్‌బ్యాంక్(ఆర్‌బీఐ) తాజాగా అన్ని రాష్ట్రాల బడ్జెట్లను సమీక్షించింది. మొత్తం ఖర్చులో ఈ రెండు రంగాలపై ఏ రాష్ట్రం వాటా ఎంతనేది లెక్కలేసింది. గత ఏడేళ్లగా వైద్య ఆరోగ్యరంగం వాటా జాతీయ సగటు కంటే రాష్ట్రంలో తక్కువగా ఉన్నట్టు తేలింది. విద్యా రంగానికి ఇస్తున్న ప్రాధాన్యం మిగతా అన్ని రాష్ట్రాల కంటే ఇక్కడే బాగా తక్కువగా ఉంది.

## వైద్యం... హరీ

బడ్జెట్ నిధుల్లో విద్య, వైద్యానికి ఎంత ఎక్కువ వాటా ఉంటే ప్రజలకు అంత మేలైన సదుపాయాలు అందుబాటులో కొస్తాయి. రాష్ట్రంలో వైద్యం, ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమ రంగాలపై పెట్టిన ఖర్చు పదేళ్ల కిందట బడ్జెట్‌లో 4.7% ఉండేది. అప్పట్లో మిగతా రాష్ట్రాలు ఇంతకంటే తక్కువగా ఖర్చుపెట్టేవి. 2004-05 నుంచి మిగతా రాష్ట్రాలు తమ వాటాను పెంచుతూ రాగా... రాష్ట్ర వాటా క్రమేణా తగ్గిపోయింది. 2010-11 రాష్ట్ర బడ్జెట్‌లో వైద్య రంగం వాటా 3.8 శాతం. 28 రాష్ట్రాల బడ్జెట్ల సగటు 4.3 శాతంగా నమోదయింది. రాజీవ్ ఆరోగ్యశ్రీ 108, 104 సర్వీసులు, ఆసుపత్రుల నవీకరణ వంటి వాటికి విరివిగా నిధులు ఖర్చుపెడుతున్నట్టు ప్రభుత్వం ప్రచారం చేస్తూ వచ్చినప్పటికీ... బడ్జెట్లలో మిగతా రాష్ట్రాల కంటే ఇక్కడే తక్కువ ప్రాధాన్యం ఇస్తున్నట్టు స్పష్టమవుతోంది. 2011-12 బడ్జెట్‌లో వైద్యానికి 3.92% పొందుపర్చింది.

## విద్య... గాలికి

విద్యా రంగంపై ఖర్చులో రాష్ట్ర పరిస్థితి మరీ దారుణం.. దేశం మొత్తంమీద రాష్ట్రమే తక్కువ వాటాను కలిగివుంది. 2010-11లో విద్యపై జాతీయస్థాయి వాటా 16.2 శాతం కాగా... రాష్ట్రం మాత్రం 11.5 శాతంతో సరిపెట్టింది. మహారాష్ట్ర ఏకంగా 21 శాతాన్ని విద్యకు పొందుపరచటం విశేషం. ■

**బడ్జెట్‌లో వైద్యం పై ఖర్చు (శాతాల్లో)**

| రాష్ట్రం | 2006-07 | 07-08 | 08-09 | 09-10 | 10-11 |
|---|---|---|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ | 3.3 | 3.3 | 3.6 | 3.8 | 3.8 |
| గుజరాత్ | 2.9 | 3.2 | 3.1 | 3.7 | 4.3 |
| కర్నాటక | 3.1 | 3.8 | 3.8 | 3.8 | 4.0 |
| కేరళ | 4.9 | 4.5 | 4.8 | 4.8 | 5.0 |
| తమిళనాడు | 3.3 | 3.3 | 3.7 | 4.7 | 4.8 |
| ఉత్తరప్రదేశ్ | 5.7 | 4.8 | 4.7 | 5.4 | 4.8 |
| పశ్చిమబెంగాల్ | 4.1 | 4.0 | 3.6 | 4.4 | 4.5 |
| **20 రాష్ట్రాల సగటు** | **3.9** | **3.8** | **3.9** | **4.2** | **4.3** |

**విద్య పై ఖర్చు (శాతాల్లో)**

| రాష్ట్రం | 2006-07 | 07-08 | 08-09 | 09-10 | 10-11 |
|---|---|---|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ | 10.8 | 9.0 | 9.0 | 10.4 | 11.5 |
| గుజరాత్ | 12.7 | 13.4 | 11.7 | 13.4 | 13.9 |
| కర్నాటక | 13.1 | 14.4 | 16.1 | 14.9 | 15.6 |
| మహారాష్ట్ర | 16.4 | 17.2 | 17.0 | 19.1 | 21.0 |
| తమిళనాడు | 12.2 | 12.7 | 13.1 | 15.1 | 14.7 |
| ఉత్తరప్రదేశ్ | 14.7 | 14.1 | 13.2 | 14.3 | 15.9 |
| **28 రాష్ట్రాల సగటు** | **14.0** | **13.8** | **14.3** | **15.4** | **16.2** |

# వివిధ దేశాలలో షరతులతో నగదు బదిలీ పథకాలు

- డి. సోమసుందర్

పేదరిక నిర్మూలనపై ఈ మధ్య జరుగుతున్న చర్చలో నగదు బదిలీ పథకం గురించిన ప్రస్థావన చాలా తరచుగా విన్పిస్తున్నది. విధాన రూపకర్తలు సామాజిక ఆర్థికవేత్తలు రాజకీయనేతలు నగదుబదిలీ పథకాలు పేదరిక నిర్మూలనలో ఖచ్చితమైన ఫలితాలనిచ్చే సాధనంగా దీన్ని అభివర్ణిస్తున్నారు. దక్షిణ అమెరికా, ఆఫ్రికా, ఆసియా, ఖండాలలోని దాదాపు ముప్పై దేశాలలో ఈపథకం ఇప్పటికే అమలులో వుంది.

షరతులతో కూడిన నగదు బదిలీ పథకాలు సమర్ధవంతంగా పనిచేస్తున్నందునే వాటికి ప్రాచుర్యం లభిస్తోందనీ, ఖండాంతర వ్యాప్తి జరుగుతోందని పరిశోధకులు కితాబునిస్తున్నారు. అమలు జరుగుతున్న దేశాలలో నిర్వహించిన అధ్యయనాల ద్వారా ఆయాదేశాలలో పేదరికం తగ్గిందనీ, సంపదపంపిణీలో వ్యత్యాసాలు తగ్గుముఖంపట్టాయనీ వెల్లడయ్యింది. పథకాల నిర్వహణా వ్యయం చాలా తక్కువగా వుంది. పథకం అమలులో అవినీతి కూడా చాలా తక్కువ స్థాయిలో వుందని తేలింది. పిల్లల్ని బడికిపంపించడం, ఆరోగ్యపరీక్షలు చేయించుకోవడం తప్పని సరిచేస్తూ రూపొందించిన నియమాల వల్ల నగదుబదిలీ మానవ వనరుల అభివృద్ధికి ప్రోత్సాహకంగా పనికొస్తున్నదని వివిధ దేశాల అనుభవం రుజువుచేస్తున్నది. బంగ్లాదేశ్, పాకిస్తాన్, కాంబోడియా వంటిదేశాలలో బాలికల విద్య విస్తరించడంలో నగదు బదిలీ పథకం తోడ్పడిందని తేలింది.

- ★ షరతులతో నగదు బదిలీ పథకాలు
- ★ పథకాలకు తగ్గిన నిర్వహణా వ్యయం
- ★ అవినీతి లేకుండా ప్రజలకు రాయితీలు
- ★ పెరుగుతున్న మానవాభివృద్ధి సూచికలు

## వివిధ దేశాలలో నగదు బదిలీ పథకాలు

### బ్రెజిల్‌లో 'బొల్సాఫామిలియా'

బ్రెజిల్‌లో బొల్సాఫామిలియా కార్యక్రమం పేరుతో 2003లో నగదు బదిలీ పథకం ప్రారంభయ్యింది. 19కోట్ల 60లక్షల జనాభా కల్గిన బ్రెజిల్‌లో 84 శాతం ప్రజలు పట్టణాలలో నివశిస్తున్నారు. కడుబీదరికంలో వున్న కుటుంబాలనూ, గర్భిణీ స్త్రీగానీ, బిడ్డలకు పాలిచ్చేతల్లి గాని వున్నకుటుంబాలను15 ఏళ్ళలోపు వయసు పిల్లలున్న కుటుంబాలను బొల్సాఫామిలియా పథకంలో చేర్చారు. కడుబీదరికంలో వున్న కుటుంబాల తలసరి ఆదాయపరిమితిని 33డాలర్లుగాను, మిగిలిన లబ్దిదారుల తలసరి ఆదాయ పరిమితిని 66 డాలర్లుగాను నిర్ణయించారు. ఆ ప్రకారం కోటిపది లక్షల కుటుంబాలు లబ్దికి అర్హమైనవిగా ఎంపికయ్యాయి. కడుబీదరికంలోవున్న కుటుంబానికి నెలకు 61డాలర్లు, పేదకుటుంబాలకి నెలకు 30 డాలర్లు బదిలీ అవుతాయి. దీని అమలు బాధ్యతను సామాజిక అభివృద్ధి, ఆకలి నిర్మూలనా మంత్రిత్వ శాఖకూ దేశంలో 5565 మునిసిపాలిటీలకూ అప్పగించారు. ఆరు పదిహేను సంవత్సరాల వయోవర్గంలోని పిల్లల బడిహాజరు 85శాతం వుండాలని ఆరేళ్ళలోపు పిల్లలు ఆరోగ్యపరీక్షలు క్రమం తప్పకుండా చేయించు కోవాలని, మహిళలు క్రమంతప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని షరతులు విధించారు. లబ్దిదారుల ఎంపికను వికేంద్రీకరణ పద్దతిలో స్థానికంగా జరిగే సర్వే ద్వారా జరగాలని నిర్ణయించారు మునిసిపాలిటిలకు, పాఠశాలలకు దీని బాధ్యతను అప్పగించారు. లబ్దిదారులకు ఏటిఎం కార్డులనిచ్చి ప్రభుత్వ బ్యాంకులోని వారి ఖాతాలకు సొమ్మును జమచేసారు. 14వేల ఏటీఎం కేంద్రాలలో సొమ్ము తీసుకునే సదుపాయం కల్పించారు, లబ్దిదారుల జాబితాలనూ, వారికి ఎంతసొమ్మును మంజూరు చేస్తున్నదీ కూడా నెట్‌లో పెట్టి బహిరంగపరిచారు 3-90కోట్ల డాలర్లను ఈ పథకానికి కేటాయించారు ఇందులో 91శాతం సొమ్మును బ్రెజిల్ ప్రభుత్వమే భరించింది. బ్రెజిల్ స్థూల దేశీయ ఉత్పత్తిలో ఇది 0.4శాతం మాత్రమే. పిల్లల హాజరుశాతం మెరుగుపడింది. మధ్యలో బడిమానివేసే వారి శాతం బాగాతగ్గిపోయింది. ఆరోగ్యపరీక్షలు, టీకా కార్యక్రమాలు

పూర్తిస్థాయిలో జరుగుతున్నాయి.

**కొలంబియా ఫామిలియా ఎల్. యాక్సియోన్**

కొలంబియాలో 2000 సంవత్సరంలో ఫామిలియా ఎల్.యాక్సియోన్ పథకం ప్రారంభమయ్యింది. కొలంబియా జనాభా 14.5కోట్లు అందులో 73శాతం పట్టణ ప్రజలు జనాభాలో 20 శాతంగా వున్న కదుబీదకుటుంబాలను 7-18 వయోవర్గం లోని బడిలో నమోదైన పిల్లలు వున్న పేదకుటుంబాలను 0-6 వయోవర్గంలోని ఆరోగ్య పథకాలలో పాల్గొనని పిల్లలు కలిగిన కుటుంబాలను ఈపథకంలో చేర్పించారు. ప్రాథమికపాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికీ నెలకు 8డాలర్లు సెకండరీ పాఠశాలలో చదివే ప్రతివిద్యార్థికీనెలకు 16డాలర్లు ఆరోగ్య పరీక్షలు చేయించుకునే ప్రతి కుటుంబానికీ నెలకు 15 డాలర్లు ఇస్తారు. నగదును తల్లులకు అందచేస్తారు. మునిసిపాలిటీల ద్వారా కొలంబియా ప్రభుత్వం లబ్దిదార్ల ఎంపికకోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక నమోదు పద్దతి ద్వారా పేర్లు నమోదు చేసుకుంటారు. పథకం ప్రవేశ పెట్టిన తర్వాత ఆహారవినిమయం గ్రామీణ ప్రాంతాలలో 19శాతం పట్టణ ప్రాంతాల్లో శాతం పెరిగింది. 14-17 వయోవర్గం పిల్లల నమోదు పట్టణాల్లో 13శాతం గ్రామాలలో 5.5 శాతం పెరిగింది మాంసకృత్తులు, నూనెలు పండ్లు కూరగాయలు తృణధాన్యాల వినియోగం కూడా బాగా పెరిగింది ఏటాదీనికోసం 336 మిలియను డాలర్లను ఖర్చుచేస్తున్నారు. దీని నిర్వహణవ్యయం జీడీపీలో 0.1 శాతం మాత్రమే. 2నెలల వ్యవధిలో 80శాతం పాఠశాలహాజరు, క్రమంతప్పకుండా ఆరోగ్య కేంద్రాలకు వెళ్లడం ఈ పథకంలోని షరతులు.

**ఎల్‌సాల్వెడార్‌లో రెడ్‌సాలిడారియా**

ఎల్‌సాల్వెడార్‌లో రెడ్‌సాలిడారియా పేరుతో 2005 నుంచి నగదు బదిలీపథకం అమలులో వుంది. దేశజనాభా 70లక్షలు కడుపేదరికంలో వున్న లక్షకుటుంబాలతో ఈ పథకాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం 2లక్షల 20వేల కుటుంబాలకు వర్తింప చేస్తున్నారు. ఐదేళ్ళలోపు పిల్లలు, గర్భిణీ స్త్రీ వున్న కుటుంబానికి ప్రతినెల 15డాలర్లు ఆరోగ్యంకోసం, 5-15 వయోవర్గం పిల్లలు వుండి 6వ తరగతిలోపు చదువు తున్నట్లయితే విద్యకోసం మరో 15డాలర్లు ఆకుటుంబానికి ఇస్తారు. నగదు పొందే కుటుంబాలు ఆరోగ్యసంరక్షణ వైద్యఆరోగ్యపరీక్షలు, పాఠశాల హాజరు వంటి షరతులను నెరవేరుస్తామంటూ ఒప్పందపత్రంపై సంతకం చెయ్యాల్సివుంటుంది. సొమ్మును బ్యాంకుల ద్వారా చెల్లిస్తారు. మునిసిపాలిటీల ద్వారా లబ్దిదారుల ఎంపిక జరుగుతుంది. ప్రీస్కూలునమోదు 23శాతం, 1-3 తరగతుల నమోదు 6శాతం,3-6 తరగతుల నమోదు 9శాతం పెరిగింది. పిల్లల వైద్యపరీక్షలు 47శాతం, ప్రసూతి వైద్యపరీక్షలు 42శాతం పెరిగాయి.

**హోండూరాస్**

హోండూరాస్‌లో 1999లో ఈ పథకం ప్రారంభమయ్యింది దేశజనాభా 76లక్షలు. గర్భవతులు పసిబిడ్డలున్నతల్లులు మూడేళ్ళలోపు పిల్లలు. 6-12 వయోవర్గంలో వుండి 4వ తరగతిలోపు చదువుతున్న పిల్లలు వున్న కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుంది. ఒక విద్యార్థికి ఒక సంవత్సరానికి 58డాలర్ల ఎడ్యుకేషన్ ఓచర్, కుటుంబానికి ఏడాదికి 46.3డాలర్ల హెల్త్ ఓచర్ ఇస్తారు. ఒక కుటుంబంలో ఇద్దరు పిల్లలకు మాత్రమే లబ్ది అందుతుంది పిల్లలు ఏడాదిలో 20రోజులు మించి బడిమానకూడదు. ఒక తరగతిలో ఒక్కసారిమించి ఫెయిలవ్వకూడదు. గర్భవతులు ప్రసవానికి ముందు 5సార్లు పరీక్షలు చేయించుకోవాలి. ప్రసవం జరిగిన 10రోజుల్లోగా ఆసుపత్రిలో పరీక్ష చేయించుకోవాలి. ప్రతీనెలా వైద్యపరీక్షలకు హాజరుకావాలి. లబ్దిదారుల ఎంపికను జాతీయస్థాయి జనగణన ద్వారా, మున్సిపాలిటీల గ్రేడింగ్ ద్వారా నిర్వహిస్తారు. పాఠశాలనమోదు 17శాతం హాజరు, 4.6శాతం, పెరిగింది. పిల్లలు ఆరోగ్యకేంద్రాలకు వెళ్ళడం 15-21శాతం పెరిగింది ఆరోగ్య పరీక్షలలో 22శాతపు పాయింట్ల పెరుగుదల నమోదయ్యింది. గర్భవతుల ఆరోగ్యపరీక్షలు 20 శాతం పెరిగాయి. దీని కోసం 50.3 మిలియన్ డాలర్ల సొమ్ము ఖర్చయ్యింది దీని నిర్వహణావ్యయం జీడీపీలో 0.2 శాతం మాత్రమే.

**మెక్సికోలో ప్రొగ్రెసా**

మెక్సికో లో ప్రొగ్రెసా పేరుతో 1996 లో ఇటువంటి పథకం ప్రారంభమయ్యింది. జనాభా 11కోట్లు. ఇందులో 76 శాతం పట్టణాల్లోవుంది. 1,40 లక్షల కుటుంబాలతో ప్రారంభించిన ఈ పథకాన్ని 26 లక్షల కుటుంబాలకు విస్తరించారు. 0-18వయోవర్గం పిల్లలున్న పేదకుటుంబాలకు పథకం వర్తిస్తుంది. ప్రతి విద్యార్థికీ చదివే తరగతిని బట్టి, ప్రతీ నెలా 8 నుంచి 17 డాలర్లు, ఏడాదికి ఒకసారి పుస్తకాలు తదితర పరికరాల

కొనుగోలుకు చిన్న పిల్లలకు 11 డాలర్లు ఇస్తారు. తరగతి, జండర్‌నుబట్టి సెకండరీ విద్యార్థులకు ప్రతి నెలా 25-32 డాలర్లు, పరికరాల కొనుగోలుకు ఏడాదికి 20డాలర్లు ఇస్తారు. ఆరోగ్యం కోసం ప్రతి కుటుంబానికీ నెలకు 13 డాలర్లు ఇస్తారు. వృద్ధులకు అలవెన్సు కూడా ఇస్తారు. సెన్సెస్ గణాంకాల ఆధారంగా లబ్దిదారుల ఎంపిక చేస్తారు. ప్రస్తుతం 50 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరుతున్నది. తల్లులకు ఎటీఎంకార్డు ద్వారా నగదు అందుతున్నది. పథకం అమలువల్ల సెకండరీ పాఠశాల నమోదు 70 నుండి 78 శాతం వరకూ పెరిగింది. ఆహారవినియమం, పోషకాహారవినియోగం 13శాతం పెరిగింది. బాలకార్మికత 25శాతం తగ్గింది. తొలిసారి గర్భంధరించిన మహిళల ఆస్పత్రి సందర్శన 8 శాతం పెరిగింది. దీనికోసం 180 కోట్ల డాలర్లు ఖర్చవుతోంది. ఇది మెక్సికో జీడీపీలో 0.66 శాతం మాత్రమే.

### నికరాగువాలో రెడ్‌దెలా ప్రొటెక్సియాన్ సోషియల్

నికరాగువాలో "రెడ్‌దెలా ప్రొటెక్సియాన్ సోషియల్" పేరుతో 2000 సంవత్సరంలో పథకం ప్రారంభమయ్యింది. దేశజనాభా 50 లక్షలు. ఇందులో పట్టణ జనాభా 58 శాతం. 6-13వయోవర్గంలో బడిలో చేరిన పిల్లలున్న పేద కుటుంబాలకూ, ఐదేళ్ళలోపు పిల్లలున్న పేద కుటుంబాలకూ, 10-19 వయోవర్గపు పిల్లలున్న పేదకుటుంబాలకూ, 20-49 వయోవర్గపు మహిళలున్న కుటుంబాలకూ ఈ పథకం వర్తిస్తుంది. దేశంలోని 30 వేల కుటుంబాలు ఈ పథకం వల్ల లబ్ది పొందుతున్నాయి. ప్రతీ కుటుంబానికీ రెండు నెలలకు ఒకసారి 17 డాలర్లు, ప్రతి విద్యార్థికీ ఏడాదికి ఒకసారి విద్యాపరికరాల కొనుగోలు కోసం 20 డాలర్లు, ఆరోగ్యం కోసం ప్రతికుటుంబానికీ రెండూ నెలలకు ఒకసారి 34 డాలర్లు ఇస్తున్నారు. బడిలో విధిగా నమోదుకావడం, 2 నెలల వ్యవధిలో 6 రోజులకు మించి బడికి గైర్హాజరు కాకపోవడం, ప్రతి ఏటా ఉత్తీర్ణులు కావడం, క్రమంతప్పకుండా ఆరోగ్య కేంద్రాలకు వెళ్ళడం, ఆరోగ్య, పౌష్టికాహార శిక్షణాకార్యక్రమాలకు హాజరుకావడం ఈ పథకంలోని షరతులు. పథకం అమలువల్ల ప్రతిఏటా తలసరి వ్యయం 18శాతం పెరిగింది. పాఠశాల డ్రాపవుట్లు 7శాతం నుండి 2 శాతానికి తగ్గింది. పాఠశాలనమోదు 13శాతం, హాజరు 20శాతం పెరిగింది. మూడేళ్ళలోపు పిల్లలటీకాకరణ 16 శాతం పెరిగింది.

### పర్వాగ్వేలో టేకోపోరా

పరాగ్వే లో 'టేకోపోరా' పేరుతో 2005 లో ఈ పథకం ప్రారంభమయ్యింది. దేశజనాభా 68 లక్షలు. పట్టణజనాభా 58 శాతం. 0-14 వయోవర్గం పిల్లలున్న కుటుంబాలకూ, గర్భవతులున్న కడు బీద కుటుంబాలకూ ఈ పథకం వర్తిస్తుంది. 1,62,600 కుటుంబాలకు దీనివల్లలబ్ది చేకూరింది. పిల్లలను తలసరి 2 నెలలకు ఒకసారి 10 డాలర్లు ఆహార బోనసుగానూ, 0-14 వయోవర్గంలోని పిల్లలకు తలసరి కనిష్టంగా 15 డాలర్లు, గరిష్టంగా 30 డాలర్లు, విద్యా, ఆరోగ్య బోనసుగానూ చెల్లిస్తారు.

ఫ్రీ స్కూలు హాజరు, పాఠశాల నమోదు, హాజరు, వైద్య పరీక్షలు, ఆరోగ్యకేంద్రాల సందర్శన వంటివి ఈ పథకంలోని షరతులు. నిర్ణీత తేదీలలో బ్యాంకు సిబ్బంది లబ్దిదారుల వద్దకు వచ్చి నగదు పంపిణీచేస్తారు. పథకం అమలు వల్ల టీకాయికరణ, పాఠశాల నమోదు, హాజరు, ఉత్తీర్ణత, ఆహారవినిమయం, సామాజిక భాగస్వామ్యం వంటివి పెరిగాయి. దీనికి ఏటా 17 లక్షల డాలర్లు ఖర్చవుతున్నది.

### దక్షిణాఫ్రికాలో చైల్డ్ సపోర్టు గ్రాంటు

దక్షిణాఫ్రికాలో "చైల్డ్ సపోర్టు గ్రాంటు' పేరుతో 1998 నుంచి ఈ పథకం అమలులోవుంది. దేశజనాభా 4,87 కోట్లు. పట్టణాల జనాభా 57 శాతం. పిల్లలున్న నిరుపేద కుటుంబాలకు దీన్ని వర్తింపచేసారు. మొత్తం పిల్లల్లో 30 శాతం మందికి లబ్ది చేకూరింది. ఒక్కొక్కరికి ఆరు గ్రాంట్లు అందుతాయి. లబ్దిదారుల కుటుంబ ఆదాయంలో 15 నుంచి 20 శాతం వరకూ ఈ మొత్తం వుంటుంది. జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో కుటుంబ ఆదాయాన్ని ప్రకటించడం ద్వారా నమోదు చేసుకోవాలి. ఆదాయ ప్రకటనలో తప్పువున్నట్లు తెలిస్తే జరిమానా వుంటుంది. దరఖాస్తులను జాతీయస్థాయి డేటాబేస్‌లో పొందుపరుస్తారు. ప్రత్యేక చెల్లింపు కేంద్రాలద్వారా మహిళలకు నగదు చెల్లిస్తారు. పోస్టాఫీసు, బ్యాంకు, ప్రైవేటు ఏజన్సీ, వంటివాటి ద్వారా చెల్లింపు జరుగుతుంది. పిల్లల పౌష్టికాహార వినిమయం పెరిగింది. ప్రీస్కూలు హాజరు 26 శాతం పెరిగింది. దీనికి షరతులు లేవు.

### బంగ్లాదేశ్‌లో విద్యకు ఆహారం

బంగ్లాదేశ్ లో 'విద్యకు ఆహారం' పేరుతో 1993 నుంచి పథకం అమలులో వుంది. జనాభా 15.3 కోట్లు. అందులో పట్టణాల జనాభా 25 శాతం. పిల్లలున్న పేదకుటుంబాలకు దీన్ని వర్తింపచేసారు. బడిలో చేరిన 52 లక్షల మంది పిల్లల్లో

21 లక్షలమంది పిల్లలు దీనివల్ల లబ్ధిపొందారు. ఇందులో నగదు బదులు ఆహారధాన్యాలను సరఫరా చేస్తున్నారు. పౌరపంపిణీశాఖ ద్వారా సరఫరా జరుగుతుంది. 85 శాతం హాజరు వున్న పిల్లల జాబితాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ప్రభుత్వ అధికారులకు అందచేస్తారు. ఆ ప్రకారం ఆహార ధాన్యాలను చౌకడిపోడీలర్లు పాఠశాలలకు చేరవేస్తారు. పథకం అమలులో లేని పాఠశాలల్లో హాజరు 58 శాతం కాగా, అమల్లోవున్న పాఠశాలల హాజరు 70 శాతం వుంది. బాలికల నమోదు 73 శాతానికి, బాలుర నమోదు 70 శాతానికి చేరుకున్నది. ప్రతి విద్యార్థికి ఏడాదికి 37 డాలర్ల లబ్ధి అందుతున్నది. మొత్తం ప్రభుత్వ వ్యయంలో ఈ పథకం ఖర్చు 1.5 శాతం మాత్రమే.

**పథకాల ప్రభావం**

షరతులతో కూడిన నగదు బదిలీ పథకాలన్నీ లబ్ధిదారుల ఆదాయాన్ని, వినిమయాన్నీ పెంచడంలో తోడ్పడుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఆర్థికాభివృద్ధి జరుగుతున్నా దారిద్ర్యం అంతరించడం లేదు. సమాజంలో పెరుగుతున్న ఈ అసమానతలను గణనీయంగా తగ్గించాల్సి వుంది. నగదు బదిలీ పథకాలన్నీ అసమానతల తగ్గింపులో, మానవ సామర్థ్యాల పెంపుదలకోసం పెట్టుబడిపెట్టడంలో ముఖ్య భూమికను పోషిస్తున్నాయి. దారిద్ర్యం ఒక తరం నుంచి మరోతరానికి బదిలీ కాకుండా నిరోధించడానికి ఈ పథకాలు వినియోగపడతాయి. పథకాల కోసం చేస్తున్న ఖర్చుగానీ, వాటి నిర్వహణావ్యయంగానీ నామ మాత్రమేనని వివిధ దేశాల అమలు అనుభవం రుజువు చేస్తున్నది.

**భారతదేశానికి అవసరమా?**

ఇప్పటికే మన దేశంలో ఐసీడిఎస్. మధ్యాహ్న భోజన పథకం, సర్వశిక్షా అభియాన్, కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయపథకం, జననీ సురక్షాయోజన, జేఎన్ఎన్‌యూ ఆర్ ఎం, జాతీయ గ్రామీణ ఆరోగ్యమిషన్, ధనలక్ష్మి పైలట్ పథకం, బాలికా సమృద్ధియోజన, వంటి పథకాలు అమల్లోవున్నాయి. వీటన్నటికీ కలిపి జాతీయ బడ్జెట్ లో దాదాపు 75 వేల కోట్లరూపాయలు కేటాయిస్తున్నారు. అయితే పథకాల అమలు తీరు పరమ అధ్వాన్నంగా వుంది. లబ్ధిదారులకు చేరాల్సిన ప్రయోజనాలు పూర్తిగా అందడంలేదు. ఢిల్లీ నుండి ఒకరూపాయి పంపిస్తుంటే పల్లెకు 16 పైసలు మాత్రమే చేరుతున్నాయని పూర్వపు ప్రధాని రాజీవ్‌గాంధీ పేర్కొన్న విషయం గుర్తుచేసుకోవాలి. ప్రస్తుతం ఇది 8 పైసలు మాత్రమేనని రాజీవ్ తనయుడు రాహుల్ గాంధీ ఇటీవల చేసిన వ్యాఖ్యగమనార్హం. పథకాల అమలులో పరిపాలనావ్యయం చాలా ఎక్కువగా వుంటున్నదని ప్రణాళికాసంఘం మొత్తుకుంటున్నది. అదే విధంగా లబ్ధిదారులకు అందాల్సిన ప్రయోజనాలు దారి మళ్ళుతున్నాయని, అవినీతి కారణంగా వివిధ పథకాలు భ్రష్టు పడుతున్నాయని కాగ్ వంటి సంస్థలు అనేక సందర్భాలలో హెచ్చరిస్తున్నాయి. అమలు యంత్రాంగాల అవినీతి, పర్యవేక్షక యంత్రాంగాల బాధ్యతారాహిత్యం, ప్రజా భాగస్వామ్యానికి చోటు కల్పించకపోవడం వంటి కారణాలను 'కాగ్' ఎత్తి చూపించింది. లక్షల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నప్పటికీ నిర్వహణాలోపాల వల్ల ఆశించిన ఫలితాలు రావడంలేదు. విద్య, ఆరోగ్యం, పౌష్టికాహారం, వంటి అంశాలలో సేవలు నాసిగాను, ఫలితాలు దరిద్రంగానూ వుంటున్నాయి.

మనదేశంలో దారిద్ర్యరేఖ దిగువన ఇంకా 27 శాతం ప్రజలు వున్నారు. ప్రతి వెయ్యి సజీవజననాలకూ 57 శిశుమరణాలు, ఐదేళ్ళలోపు శిశుమరణాలు 74 వుంటున్నాయి. తక్కువ బరువుతో వున్న ఐదేళ్ళలోపు పిల్లలు 43 శాతం, వ్యాక్సీన్లు సకాలంలో తీసుకోని పిల్లలు 56 శాతం వున్నారు. ఐదేళ్ళలోపు పిల్లల్లో రక్తహీనతతో 70 శాతం వున్నారు. 15-49 వయోవర్గపు మహిళల్లో 56 శాతం రక్తహీనతతో వున్నారు. అదే వయోవర్గం పురుషుల్లో 24 శాతం రక్తహీనతతో బాధపడుతున్నారు. ఆస్పత్రులలో జరుగుతున్న ప్రసవాలు 39 శాతం మాత్రమే. దేశంలో అక్షరాస్యత 74 శాతం వున్నది. సెకండరీ విద్యలో జాతీయ నమోదు 52 శాతం కాగా, బాలికల నమోదు 45 శాతంగా వున్నది. 1-7 తరగతుల మధ్య డ్రాపవుట్లు 51 శాతం వుంది. ఐసీడిఎస్, పాఠశాల విద్య, వంటి పథకాలు నాసిగా అమలవుతున్నాయనడానికి ఈ గణాంకాలే రుజువు. ప్రజలలో భాగస్వామ్య బాధ్యతను పెంపొందింపచెయ్యడానికి, తక్కువ ఖర్చుతో, అవినీతికి ఆస్కారం లేకుండా, పథకాల లబ్ధిని విజయవంతంగా అందచేయడానికి షరతులతో కూడిన నగదు బదిలీ పథకాలను ఒక సాధనంగా వినియోగించవచ్చునని పరిశోధకులు అంటున్నారు. భారతీయ పరిస్థితులకు అనుగుణంగా అటువంటి పథకాలను రూపొందించాల్సిన అవసరం కనిపిస్తోంది. ■



ప్రొ॥ వకుళాభరణం రామకృష్ణ

# ప్రాముఖ్యం తగ్గిన చరిత్ర

చరిత్ర ఒక సామూహిక జ్ఞాపకం. గతానుభవాలను వర్తమానంతో కలిపే ఒక సాధనం. గడిచిన కాలంలో చోదకశక్తుల ఏ విధంగా పనిచేశాయో అంచనా వేసి విశ్లేషించటానికి ఉన్న శాస్త్రం. వర్తమాన ప్రపంచంలో జరిగిన ప్రతి సంఘటన మూలాలను కనుగొనటానికి చరిత్ర అత్యవసరం. ప్రపంచీకరణ నేపథ్యంలో సంస్కరణల క్రమంలో ఈ శాస్త్రానికి ప్రాధాన్యం తగ్గుతూ వస్తోందనే విమర్శ వినిపిస్తోంది. ఈ విమర్శ వెనకున్న సత్యాసత్యాలను కనుగొనటానికి – ప్రముఖ చరిత్రకారుడు ప్రొఫెసర్ వకుళాభరణం రామకృష్ణతో ముఖాముఖి.

**■ ప్రస్తుతం 'చరిత్ర' పరిస్థితి ఏమిటి?**

వర్తమానాన్ని అర్థం చేసుకోవటానికి గతం ఎంతో ఉపయోగపడుతుంది. ఆ గతమే చరిత్ర. సమకాలీన పరిస్థితులను అర్థ చేసుకోవటానికి ఇది ఒక కీలకమైన సాధనం. చరిత్రను– ఒక అధ్యయనాంశంగా, బోధనాంశంగా పరిశోధనాంశంగా చూసినప్పుడు దానికి ఉన్న స్థానంలో ఎటువంటి మార్పు లేదు. అయితే వ్యవహారికంగా చూసినప్పుడు చరిత్రకు ఉన్న ప్రాముఖ్యం తగ్గింది. విశ్వవిద్యాలయాలలో, కళాశాలల్లో చరిత్రను చదివే విద్యార్థుల సంఖ్య తగ్గింది. అయితే ఇక్కడ ఒక విషయాన్ని మనం జాగ్రత్తగా గమనించాలి. ఈ పరిస్థితి కేవలం చరిత్రకు మాత్రమే కాదు. కెమిస్ట్రీ, బయాలజీ, ఫిజిక్స్ వంటి ప్యూర్ సైన్సెస్‌లో కూడా ఉంది.

**■ చరిత్రకు ఉన్న ప్రాధాన్యం తగ్గటానికి కారణాలేమిటి?**

చరిత్రకు ప్రాపంచిక వ్యావహారిక విలువ ఎక్కువగా ఉండదు. అది ఒక విషాదం. ప్రపంచీకరణ నేపథ్యంలో మారుతున్న పరిస్థితులు కూడా ఇందుకు ఒక కారణం. వీటితో పాటుగా చరిత్ర బోధన–సృజనాత్మంకగా లేకపోవటం మరొకకారణం. చరిత్ర అంటే కేవలం తారీఖులు, దస్తావేజులు మాత్రమే కాదు. చరిత్రకు ఒక నైతికపరమైన విలువ, సాంస్కృతిక విలువ ఉంటాయి. సమాజంలో అట్టడుగు పొరల్లో ఉన్న చోదకశక్తుల గురించిన సమాచారాన్ని ముందు తరాలకు అందించే ఒక శాస్త్రం. అయితే మన భారతదేశ చరిత్ర ఆ విధంగా గ్రంథస్థం కాలేదు. ఐరోపా దేశాలకు చెందిన వారు స్వప్రయోజనాల కోసం చరిత్రను తమ కోణంలో రాశారు. జాతీయ ఉద్యమకాలంలో మనదైన చరిత్ర కోసం ప్రయత్నాలు జరిగాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇవి మరింతగా పెరిగాయి. అయితే సృజనాత్మకమైన చరిత్ర ఎక్కువ లేకపోవటం వల్ల ఎక్కువ ప్రాధాన్యం లభించటం లేదు.

**■ ఇటీవల కాలంలో మధ్య యుగంలో– ముఖ్యంగా మొఘల్ సామ్రాజ్యంపై ఇంగ్లీషులో అనేక నవలలు వస్తున్నాయి. దీని ప్రభావం చరిత్రపై ఎలా ఉంటుంది?**

ఐరోపాకు చెందిన చరిత్రకారులు మధ్యయుగానికి సంబంధించిన అనేక అంశాలపై అపోహలు సృష్టించారు. హిందు, ముస్లిములు వేర్వేరు జాతులనే భావన కల్పించారు. వాస్తవానికి హిందు,





ముస్లిములు రెండు మతాలు. మధ్యయుగం నాటి పరిస్థితులకు తగినట్లుగా అప్పటి రాజులు వ్యవహరించారు. నా దృష్టిలో మనది ఒక విలక్షణమైన లౌకిక సంస్కృతి. ఆర్యులు, హూణుల దగ్గర నుంచి ఆంగ్లేయుల దాకా విదేశీయులందరిని కలుపుకున్న సంకీర్ణ సంస్కృతి. ఉదాహరణకు మా నాన్నగారు వేద పండితులు, ఐదోక్లాసు దాకానే చదువుకున్నారు. మేము ఒక చిన్న గ్రామంలో నివసించేవాళ్లం. అక్కడ పీర్ల పండగ జరిగేది. ఆ ఊరేగింపు మా ఇంటి ముందుకు వచ్చినప్పుడు మమల్ని అందరినీ లేచి నిలబడమనేవారు. 'వారి మతాన్ని గౌరవించటం మన సంప్రదాయం' అని చెప్పేవారు. ఇది ఆయనకు చదువుకోవటం వల్ల తెలియలేదు. వారసత్వంగా వచ్చింది. అలాంటి మన సంస్కృతిలో భాగమైన ముస్లింల గురించి అనేక అపోహలు ప్రచారంలోకి వచ్చాయి. ఇటీవల కాలంలో వస్తున్న పుస్తకాలు అప్పటి పరిస్థితులను విశ్లేషించి అపోహలను తొలగించగలిగితే చాలా మంచిది.

**■ ప్రస్తుతం చరిత్ర పరిశోధనలు ఎలా జరుగుతున్నాయి?**

పరిశోధనల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. చాలా దిగువస్థాయిలో ఉందని చెప్పాలి. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. సరైన సౌకర్యాలు లేకపోవటం దగ్గర నుంచి ఆసక్తి కలిగిన అధ్యయనకారులు ఎక్కువ మంది లేకపోవటం దాకా అనేక కారణాలు చెప్పుకోవచ్చు. అయితే పరిశోధనలకు అవసరమైన వాతావరణం లేకపోవటం వీటిలో ప్రధానమైనది. ఉదాహరణకు మన రాష్ట్రంలో శాసనాలను పరిష్కరించేవారు కేవలం నలుగురు ఐదుగురు మాత్రమే ఉన్నారు. ఇదే విధంగా ప్రాచీన ప్రతులను చదివి వాటిలోని అంశాలను వెలికి తీయటానికి అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో లేవు. ఉదాహరణకు హైదరాబాద్‌లో ఉన్న ప్రాశ్చ భాండాగారంలో మెకెంజీ కైఫియత్తులు అనేకం ఉన్నాయి. వాటిలో కొన్నింటిని మాత్రమే ప్రచురించారు. మిగిలిన వాటిని ప్రచురించాల్సిన అవసరం ఉంది. ఇదే విధంగా ఇప్పటి దాకా పరిష్కరించాల్సిన శాసనాలు దాదాపు రెండు వేల దాకా ఉంటాయి.

**■ మన రాష్ట్ర సమగ్ర చరిత్ర ప్రచురణ ఎక్కడ దాకా వచ్చింది?**

మొత్తం ఎనిమిది సంపుటిలు ప్రచురించాలనేది మా సంకల్పం. దాదాపు మూడు వందల మంది చరిత్రకారులు, అధ్యయనకారులు దీనిలో పాలుపంచుకుంటున్నారు. ఇప్పటి దాకా నాలుగు సంపుటాల ప్రచురణ పూర్తి అయింది. దేశంలో ఈ తరహా ప్రయత్నం చేయటం ఇదే తొలిసారి. ఈ సంపుటాలు మిగిలిన ప్రాంతాల వారికి కూడా మార్గదర్శకంగా ఉండాలనేది మా ప్రయత్నం. అందువల్ల వీటిని ఇంగ్లీషులో కూడా ప్రచురిస్తున్నాం. ఈ రాష్ట్ర సమగ్ర చరిత్ర సంపుటాల ప్రచురణకు తెలుగు విశ్వవిద్యాలయం కొంత సహాయం చేస్తోంది. ఈ పుస్తకాల ప్రచురణ కోసం మరికొన్ని సంస్థలు, మరికొంత మంది వ్యక్తులు ముందుకు వస్తే ప్రచురణ మరింత సులభసాధ్యమవుతుంది. ఇటువంటి ప్రయత్నం మరే ఇతర ప్రాంతాల్లో జరగడం లేదు కాబట్టి ఇది మన రాష్ట్ర చరిత్ర అధ్యయనంలో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది.

**మనది ఒక విలక్షణ లౌకిక సంస్కృతి. ఆర్యులు, హూణుల దగ్గర నుంచి ఆంగ్లేయుల దాకా వీదేవీయులందరిని కలుపుకున్న సంకీర్ణ సంస్కృతి. మా నాన్నగారు పేద పండితులు. మేము ఒక చిన్న గ్రామంలో నివసించేవాళ్లం. అక్కడ పీర్లపండుగ జరిగేది, ఆ ఊరేగింపు మా ఇంటి ముందుకు వచ్చినప్పుడు మమల్ని అందరిని లేచి నిలబడమనేవారు, 'వారి మతాన్ని గౌరవించటం మన సంప్రదాయం' అని చెప్పేవారు. ఇది ఆయనకు చదువుకోటం వల్ల తెలియలేదు. వారసత్వంగా వచ్చింది. ■**

ప్రొ. వకుళాభరణం రామకృష్ణ గారితో
ఇంటర్వ్యూ : సి.వి.ఎల్.ఎన్.ప్రసాద్
(ఆంధ్రజ్యోతి సౌజన్యంతో...)

ప్రభుత్వ పథకం యధాతథంగా

# పంటల బీమా పథకం

**ఉపోద్ఘాతము :**

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా జాతీయ వ్యవసాయ భీమా పథకము ఖరీఫ్ – 2000 పంటకాలమునుండి అమలు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం తరపున వ్యవసాయ భీమా కంపెనీ రాష్ట్ర ప్రభుత్వం తరుపున వ్యవసాయ శాఖ మరియు ఆర్థగణాంక శాఖ వారు ఈ పథకమును అమలు చేయుచున్నారు.
- ఈ పథకము క్రిందకి తేబడిన పంటలు విస్తీర్ణము 5000 ఎకరాలు అంతకు మించి ఒక మండలమునందు వేయబడినట్లయితే మండలము ఒక ఇన్సూరెన్స్ యూనిట్ గాను లేనట్లయితే ప్రక్క మండలములను కలుపుకొని ఒక యూనిట్ గాను జిల్లా ఒక యూనిట్‌గాను తీసుకకుని అమలు చేయబడుచున్నది.

**ముఖ్య ఉద్దేశ్యాలు :**

- రైతులకు ఏదైనా కరువు, వరదలు, తుఫాను చీడపీడలు క్రిమికీటకాదులు, తెగుళ్ళ బెడద, ఉప్పెన, కరువు కాటకాలు, నీటిముంపులు, వడగండ్లవానలు, అత్యల్ప వర్షపాతం మొదలైన వకృతి వైపరీత్యాలు సంభవించినపుడు, పెద్ద మొత్తంలో పంటనష్టంలో వాటిల్లినపుడు రైతులకు చేయూతనిచ్చి నష్టపరిహారాన్ని వర్తింప చేసి ఆర్థిక సహాయం అందచేయుట.
- ఈ పథకము రైతులు పంటనష్టపోయిన సందర్భంలో రాబోయే పంటకాలములో తిరిగి ఋణములు పొందుటకు అరహత కలిగించుటకు.
- ఈ పథకము వలన రైతులు నష్ట పరిహారాన్ని పొందే హామీ వున్నందున రైతులు ధైర్యంగా ఆధునిక వ్యవసాయ పద్దతులు పాటించుటకు, వ్యవసాయ వనరలు ఉపయోగించుకొనుటకు వీలు కలిగించును.
- అతి తక్కువ ప్రిమియం చెల్లించి ఈ పథకములో చేరవచ్చు. సన్నచిన్న కారు రైతులకు ప్రీమియంలో 10 శాతం రాయితీ కల్పంచబడింది.
- ఈ పథకములో ఆహరధాన్యాల పంటలు నూనెగింజలు, పప్పుదినుసులు పంటలే కాకుండా వాణిజ్య పంటలు కూడా చేర్చబడినవి.

**పథకానికి అర్హులు**

- జిల్లా సహకార బ్యాంకు, ప్రాంతీయ గ్రామీణ మరియు వ్యాపార బ్యాంకుల నుండి ప్రతిపాదిత పంటకు



ఋణములు తీసుకున్న రైతులకు ఈ పథకము తప్పనిసరిగా వర్తించును.

- పంట ఋణములు తీసుకొనని రైతులు ఐచ్చికముగా (వాలంటరీగా) ప్రీమియం చెల్లించి ఈ పథకములో చేరవచ్చును.
- ఖరీఫ్ 2010 పంటకాలమునకు మండలము భీమా యూనిట్‌కు ఆధనంగా జిల్లాలకు ఒక ముఖ్యమైన పంటకు ఎంపిక చేసి 'గ్రామము భీమా యూనిట్ పథకము' అమలు చేయబడినది.



**ఖరీఫ్ - 2010 కాలములో జిల్లావారిగా గ్రామము ఒక ఇన్సురెన్స్ యూనిట్ పథకము క్రింద ఎంపిక చేసిన పంట వివరాలు వరుసగా.**

- ఈ పథకాన్ని రైతులకు మరింత ప్రయోజన కారిగా చేయుటకు గాను దేశంలో మొట్టమొదటి సారిగా మన రాష్ట్రంలో ప్రయోగత్మకంగా గ్రామము ఒక ఇన్సూరెన్స్ యూనిట్‌గా తీసుకుని ఐదు జిల్లాలలో ఒక్కొక్క పంట వంతున ఎంపిక చేసి ఖరీఫ్- 2005 మరియు 2006 పంటకాలములో అమలు చేసినారు.
- ఈ పథకాన్ని మరింత విస్తృత పరుస్తు అధనంగా మరియొక ఐదు జిల్లాలలో ఒక్కొక్క పంటవంతున మొత్తం 10 జిల్లాలలో ఖరీఫ్- 2007 కాలమునుండి అమలు చేసినారు.
- ఈ గ్రామ ఇన్సురెన్సుయూనిట్ పథకము అమలు పరుచుటవలన ఖరీఫ్ 2006 పంట కాలములో 493.35 కోట్లు రూ॥ల0 6.61 లక్షల మంది రైతులకు మరియు ఖరీఫ్- 2006 పంటకాలములో 54026 కోట్ల రూ॥లు 6.43 లక్షల మంది రైతులకు పంట నష్ట పరిహారము క్రింద చెల్లించబడినది.

**2010 ఖరీఫ్ కాలము నుండి జిల్లా వారీగా గ్రామాలను ఒక ఇన్సూరెన్స్ యూనిట్‌గా పరిగణిస్తున్నారు.**

- రైతులు పంటనష్టపోయిన సందర్భాలలో వారు మనోధైర్యం కోల్పోయి అత్మహత్యలు వంటి అఘాయిత్యాలకు పాల్పడ కుండా ఈ పథకము వారికి ధైర్యాన్ని చేకూర్చి ఎంతో మేలు చేస్తుంది.
- కావున రాష్ట్రంలోని రైతులందరూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పంటల భీమా పథకాన్ని ఉపయోగించుకొని తమ పంటలను భీమా చేసుకుని పంటనష్టపోయిన సందర్భంలో భీమా పరిహారం పొందగలరని కోరుచున్నాము.

**ప్రీమియం ధరలు ఖరీఫ్ - 2010**

| సంఖ్య | పంటలు | ప్రీమియం శాతం% | సంఖ్య | పంటలు | ప్రీమియం శాతం% |
|---|---|---|---|---|---|
| 1. | వరి | 2.50 | 11 | సోయాచిక్కుడు | 3.50 |
| 2. | జొన్న | 2.50 | 12 | పొద్దుతిరుగుడు | 3.50 |
| 3. | సజ్జ | 2.80 | 13 | చెఱకు-ప్లాంటు | 3.05 |
| 4. | మొక్క జొన్న | 2.50 | 14 | చెఱకు-రాటూన్ | 1.75 |
| 5. | మినుములు | 2.50 | 15 | పత్తి(ఐ) | 4.40 |
| 6. | పెసలు | 2.50 | 16 | పత్తి(యుటి) | 7.15 |
| 7. | కందులు | 2.50 | 17 | ఎర్రమిరప(ఐ) | 4.80 |
| 8. | వేరుశనగ(ఐ) | 3.50 | 18 | ఎర్రమిరప(యుటి) | 6.20 |
| 9. | వేరుశనగ(యుటి) | 3.50 | 19 | అరటిపండు | 4.90 |
| 10. | ఆముదము | 3.50 | 20 | పసుపు | 6.00 |
| | | | 21 | టమాటో | 5.40 |

■ ఈ పథకం రైతులకు ఎంతో ప్రయోజనకారిగా వుంది. పంటనష్టపోయిన సందర్భంలో లక్షలాది రైతులు పరిహారం పొందినారు. అందువలన మన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని జిల్లాలలోని రైతులకు ప్రయోజనం చేకూర్చుటకై రాష్ట్రంలో మొత్తం 22 జిల్లాలలోను ఒక్కొక్క పంటను ఎంపిక చేసి గ్రామము ఇన్సూరెన్స్ యూనిట్‌గా తీసుకుని ఖరీఫ్ – 2008 పంటకాలము నుండి అమలు చేయబడుచున్నది.

■ పంట దిగుబడి లెక్కింపు పంట దిగుబడి అంచనాల కొరకు అర్ధగణాంక మరియు వ్యవసాయ శాఖ వారిచే నిర్వహించబడిన పంట కోత ప్రయోగముల ద్వారా వచ్చిన సరాసరి దిగుబడిని అంచనాచేసి, పూర్తి వివరములను వ్యవసాయ భీమా కంపెనీ వారికి పంపించెదరు. పంటల భీమా పరిధిలో వచ్చే పంటల సరాసరి దిగుబడులు, హామి దిగుబడులకన్న తక్కువ వచ్చినపుడు క్రింది సూత్రము ప్రకారము నష్టపరిహారము లెక్కించి నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు జమచేసెదరు.

## భీమా లెక్కింపు పద్ధతి

హామీ దిగుబడి – ప్రస్తుత అసలు దిగుబడి
(గ్యారంటీ దిగుబడి) × భీమా విలువ (పంట ఋణము)
―――――――
హామి దిగుబడి ■

### జాతీయ వ్యవసాయ భీమా పధకం - ఖరీఫ్ 2010

| భీమా చేయు పంటలు | భీమా చేయు మొత్తం (ఎకరానికి) (రూ) | ప్రీమియం శాతం | రైతులు కట్టవలసిన ప్రీమియం (రూ) (ఎకరానికి) పెద్ద రైతులు చిన్న | సన్నకారు రైతులు |
|---|---|---|---|---|
| వరి | 13360 | 2.50 | 334.00 | 300.60 |
| జొన్నలు | 2600 | 2.50 | 65.00 | 58.50 |
| సజ్జలు | 2760 | 2.80 | 77.28 | 69.55 |
| మొక్కజొన్న | 6480 | 2.50 | 162.00 | 145.80 |
| మినుములు | 2720 | 2.50 | 68.00 | 61.20 |
| పెసర | 2800 | 2.50 | 70.00 | 63.00 |
| కందులు | 13300 | 2.50 | 133.00 | 119.7 |
| వేరుశనగ (నీటి ఆధారంగా) | 5120 | 3.50 | 179.20 | 161.28 |
| వేరుశనగవర్షాధారము) | 3280 | 3.50 | 114.80 | 103.32 |
| ఆముదము | 2400 | 3.50 | 84.00 | 75.60 |
| సోయా చిక్కుడు | 5400 | 3.50 | 189.00 | 170.10 |
| ప్రొద్దు తిరుగుడు | 2760 | 3.50 | 96.60 | 86.94 |
| **వాణిజ్య ఉదానవన పంటలు** | | | | |
| చెఱుకు (ప్లాంట్లు) | 38320 | 3.05 | 1168.76 | 1051.88 |
| చెఱుకు (రాటూన్) | 31000 | 1.75 | 542.50 | 488.25 |
| ప్రత్తి (నీటి ఆధారము) | 8360 | 4.40 | 367.84 | 331.06 |
| ప్రత్తి (వర్షాధారము) | 7120 | 7.15 | 509.08 | 458.17 |
| మిరప(నీటి ఆధారము) | 30480 | 4.80 | 1463.04 | 1316.74 |
| మిరప (వర్షాధారము) | 28320 | 6.20 | 1755.84 | 1580.26 |
| అరటి | 29000 | 4.90 | 1421.00 | 1278.90 |
| పసుపు | 53840 | 6.00 | 3230.40 | 2907.36 |
| టమాట | 5520 | 5.40 | 298.08 | 268.27 |

### ఖరీఫ్ కాలమునకు ప్రతిపాదించబడిన పంటలు

| సం | జిల్లా | పంటలు |
|---|---|---|
| 1. | శ్రీకాకుళం | వరి |
| 2. | విజయనగరం | వరి |
| 3. | విశాఖపట్నం | వరి |
| 4. | తూర్పుగోదావరి | వరి |
| 5. | పశ్చిమగోదావరి | వరి |
| 6. | కృష్ణ | వరి |
| 7. | గుంటూరు | వరి |
| 8. | ప్రకాశం | వరి |
| 9. | నెల్లూరు | వరి |
| 10. | నల్గొండ | వరి |
| 11. | వరంగల్ | వరి |
| 12 | ఖమ్మం | వరి |
| 13 | రంగారెడ్డి | మొక్కజొన్న |
| 14 | మహబూబ్‌నగర్ | మొక్కజొన్న |
| 15 | మెదక్ | మొక్కజొన్న |
| 16 | నిజామాబాద్ | మొక్కజొన్న |
| 17 | కరీంనగర్ | వరి |
| 18 | చిత్తూరు | వేరుశనగ(యుటి) |
| 19 | అనంతపురం | వేరుశనగ(యుటి) |
| 20 | కడప | వేరుశనగ(యుటి) |
| 21 | కర్నూలు | వేరుశనగ(యుటి) |
| 22 | ఆదిలాబాద్ | సోయాచిక్కుడు |

# రాష్ట్రం ప్రతిపాదించిన పంటల మద్దత్తు ధరలు

ఏ గ్రేడ్ ధాన్యం కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ) రూ॥2033కు పెంచితేగానీ రైతులకు గిట్టుబాటు కాదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించింది. ప్రస్తుతం పెరిగిన పెట్టుబడి ఖర్చుల దృష్ట్యా వచ్చే ఖరీఫ్‌లో రైతులకు ఈ మేరకు మద్దతు ధర పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ప్రస్తుతం ఈ ధర క్వింటాల్‌కు రూ॥1030 ఉంది. రాష్ట్రంలోని ముఖ్యమైన పంటల పెట్టుబడి ఖర్చు. ప్రతిపాదిత ఎంఎస్‌పీలను ఖరారు చేసి వ్యవసాయ ఉత్పత్తుల ధరల నిర్ణయ కమిషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే లేఖ రాసింది. దేశంలోని ఇతర అన్ని రాష్ట్రాల నివేదికల ఆధారంగా ధరల నిర్ణయ కమిషన్ కనీస మద్దతు ధరలను ఖరారు చేస్తుంది. ప్రతి ఏటా జూన్‌లో కేంద్రం ఈ ధరలను ప్రకటిస్తుంది.

స్వామినాథన్ సిఫార్సులే ఆధారం....

ధరల నిర్ణయ కమిషన్‌కు రాష్ట్ర సర్కారు పంపిన ప్రతిపాదనల ప్రకారం ప్రస్తుతం ఉన్న పెట్టుబడి ఖర్చులకు, రైతులకు ఇస్తున్న కనీస మద్దతు ధరలకు ఏ మాత్రం పొంతన లేకుండా ఉంది. విత్తనాల, ఎరువులు, పురుగుమందులు ఇలా అన్ని రకాల ఉపకరణాల ధరలు ఏటా పెరుగుతుండడంతో పంటల పెట్టుబడి ఖర్చులు అమాంతంగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో పెట్టుబడి ఖర్చుకు అదనంగా 50 శాతం కలిపి కనీస మద్దతు ధరను నిర్ణయించాలని ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ కమిటీ సిఫార్సు చేసింది. ఈ సిఫార్సు ఆధారంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ రాష్ట్రంలో సాగయ్యే పంటలకు ప్రతిపాదిత ఎంఎస్‌పీలను నిర్ధారించింది. ■

**రాష్ట్రప్రభుత్వం వివిధ పంటలకు ప్రతిపాదించిన, ప్రస్తుతం ఉన్న కనీస మద్దతు ధరలు (క్వింటాల్‌కు రూపాయల్లో)..**

| పంటరకం | ప్రతిపాదిత ఎంపెస్‌పీ | ప్రస్తుత ఎంఎస్‌పీ |
|---|---|---|
| వరి(ఏ గ్రేడ్) | 2033 | 1030 |
| వరి(సాధారణ) | 1905 | 1000 |
| మొక్క జొన్న | 1671 | 880 |
| జన్నలు | 1718 | 880 |
| సజ్జలు | 1887 | 880 |
| రాగులు | 1766 | 965 |
| కందులు | 5502 | 3500 |
| పెసలు | 5220 | 3670 |
| మినుములు | 5243 | 3400 |
| వేరుశనగ | 4986 | 2300 |
| సోయాబీన్ | 2877 | 1400 |
| పొద్దుతిరుగుడు | 5159 | 2350 |
| నువ్వులు | 5601 | 2900 |
| పత్తి | 5742 | 3000 |

## విదేశీ మార్కెట్లకు గేట్లు తెరవకపోతే - పంటలు పండినా రైతులకి దండగే

ఈ సంవత్సరం ఆహారధాన్యాల దిగుబడులు భారీగా పెరిగాయి. రికార్డుస్థాయిలో 23.588 కోట్ల టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి నమోదు అయింది. గత సంవత్సరం కంటే 1.8 కోట్ల టన్నుల దిగుబడి అధికంగా వుంది.

మరొపక్క భారత ఆహార సంస్థ దగ్గర ఆహారధాన్యాల నిల్వలు పేరుకుపోయాయి. నిల్వ చేసుకోడానికి గోడవున్లు కూడా లేవు.

రైతులకు పంట పండిందన్న సంతోషమే గాని అయినకాడికి అమ్ముకోవడం తప్ప గత్యంతరం లేని పరిస్థితిని ప్రభుత్వం కల్పించింది. ఇది పూర్తిగా పాలకుల శాపం. అంర్జాతీయ మార్కెట్‌లో సన్నబియ్యానికి, ఉప్పుడు బియ్యానికి గిరాకీ వున్నా ప్రభుత్వం గేట్లు ముసుకుని కూర్చుంది. రైతులు నష్టాలలో మునుగుతున్నా ఎగుమతుల నిషేధాన్ని ఎత్తివెయ్యడం లేదు. రైతుల స్థితి పండినా దండగే అన్న చందం అయింది.




# చట్టం వున్నా తప్పని గృహహింస

## ఊరట నివ్వని గృహహింస చట్టం

ఈ చట్టంతో మహిళల కష్టాలకు ఇక చెల్లుచీటినే అంటూ ఆర్భాటంగా తీసుకొచ్చిన 'గృహహింస చట్టం-2005' ఎందుకూ కొరగాకుండా పోతోంది. వివిధ విభాగాల మధ్య సమన్వయలోపం... ప్రభుత్వ నిర్లక్ష్యం వంటి కారణాలతో మహిళల కష్టాలు మరింత పెరిగాయే తప్ప తగ్గుముఖం పట్టలేదు. కేసు నమోదైన తర్వాత 60 రోజుల్లోగా తీర్పు ఇవ్వాలన్న నిబంధన ఎక్కడా అమలు కావడం లేదు. పరిస్థితి తీవ్రతను గుర్తించి చక్కదిద్దేందుకు హోంశాఖ వచ్చే బుధవారం ఉన్నతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసింది. సంబంధిత శాఖల ప్రతినిధులందరూ ఈ సమావేశంలో పాల్గంటారు.

**చట్టంలోని ముఖ్యాంశాలు :** వేధింపులకు గురయ్యే స్త్రీలు సంబంధిత మహిళా శిశుసంక్షేమ శాఖ జిల్లా రక్షణ అధికారి (పీవో)ని సంప్రదించాల్సి ఉంటుంది. తొలుత వారు బాధితురాలిని, నిందితులను కూర్చోబెట్టి కౌన్సిలింగ్ నిర్వహిస్తారు.

- కౌన్సిలింగ్‌లో అంగీకరానికి రాకపోతే అప్పుడు కేసు నమోదు చేస్తారు. దీన్ని డొమెస్టిక్ ఇన్సిడెంట్ రిపోర్ట్ (డీఐఆర్) అంటారు.
- కేసు నమోదు చేయడానికి, బాధితులకు అవసరమైన సహాయం అందించటానికి జిల్లా స్థాయిలో ఆర్డీఓలు, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్లను ప్రొటెక్షన్ అధికారులుగా నియమించారు.
- అనంతరం న్యాయస్థానంలో ఛార్జిషీట్ దాఖలు చేస్తారు.
- కేసు నమోదయిన తర్వాత న్యాయస్థానం 60 రోజుల్లో విచారణ పూర్తి చేసి తీర్పు చెప్పాల్సి ఉంటుంది.
- ఈ మధ్యకాలంలో పి.ఒ.లే బాధితులకు అవసరమైన వైద్య, ఆర్థిక సహాయం అందించాల్సి ఉంటుంది. అంటే కేసు నమోదై.. తీర్పు వెలువడే వరకూ బాధితుల బాగోగులు పి.ఒ.లే చూడాలన్నమాట. తాత్కాలిక వసతి, భృతి కల్పించాలి.
- న్యాయస్థానం ఇచ్చిన తీర్పును అమలు చేయకపోతే అప్పుడు పోలీసులు రంగప్రవేశం చేస్తారు. నిందుతులను అరెస్టు చేసి జైలుకు పంపుతారు.

**ఆశలపై చన్నీళ్లు:** కొత్త చట్టం బాధిత మహిళల్లో ఎన్నో ఆశలు రేపింది. కాని గతనాలుగేళ్ళుగా దీని అమలు తీరు చూసిన తర్వాత అందరూ పెదవి విరుస్తున్నారు. వందల సంఖ్యలో కేసులు నమోదవుతున్నా పదుల సంఖ్యలో కూడా తుది తీర్పు వెలవడటం లేదు. ఉదాహరణకు 2010లో రాష్ట్రవ్యాప్తంగా 2683 కేసులు నమోదు కాగా వాటిలో కేవలం 142 కేసులలో మాత్రమే తీర్పు వెలువడింది.

(తరువాయి 27వ పేజీలో..)

**నాలుగేళ్లలో నమోదైన మహిళా సంబంధిత నేరాలు...**

| | 2007 | 2008 | 2009 | 2010 |
|---|---|---|---|---|
| వరకట్న హత్యలు | 107 | 150 | 140 | 149 |
| కట్న వేధింపు చావులు | 596 | 538 | 522 | 570 |
| వరకట్న ఆత్మహత్యలు | 1075 | 1142 | 1171 | 1247 |
| హత్యలు | 720 | 715 | 728 | 677 |
| అత్యాచారం కేసులు | 1026 | 1204 | 1147 | 1308 |
| కిడ్నాప్ | 1203 | 1186 | 1171 | 1239 |
| బహుభార్యత్వం | 437 | 386 | 485 | 404 |

**రాష్ట్రవ్యాప్తంగా గృహహింస కేసుల వివరాలు...**

| సం॥ | ఫిర్యాదులు | కౌన్సెలింగ్ ద్వారా రాజీ | తుది ఉత్తర్వులు | పెండింగ్ |
|---|---|---|---|---|
| **2007** | **2774** | **390** | **262** | **1115** |
| 2008 | 2718 | 577 | 328 | 1001 |
| 2009 | 2770 | 637 | 277 | 1001 |
| 2010 | 2,610 | 142 | 250 | 1000 |
| మొత్తం | 10,872 | 1,846 | 1,117 | 4117 |

# పంచాయితీలలో సగం మహిళలకే




ఆకాశంలో సగం... అవకాశాల్లో సగం అంటూ సమాన ప్రాతినిధ్యం కోసం నినదిస్తున్న మహిళాలోకానికి ఇదో ఘనవిజం. పంచాయితీరాజ్ సంస్థలైన.. గ్రామ పంచాయితీలు, మండల, జిల్లా పరిషత్‌లలో వీరికి 50శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. గ్రామాల్లోని వార్డులతో పాటు పంచాయితీ సర్పంచ్‌లు, మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు (ఎంపీటీసీ), మండల పరిషత్ అధ్యక్షులు, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు (జెడ్పీటీసీ), జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవుల్లో సగం సీట్లను మహిళలకు రిజర్వ్ చేస్తూ 2006 ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం నిబంధనలను ప్రభుత్వం గురువారం సవరించింది. పంచాయితీరాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి డాక్టర్ రాజీవ్ శర్మ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ వెలవడనుంది. సవరణ అడ్డుకో కిరణ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయంతో స్థానిక సంస్థల్లో ఇప్పటి వరకూ 33.33 శాతంగా ఉన్న మహిళా రిజర్వేషన్లు 50 శాతానికి పెరిగాయి. షెడ్యూల్డు కులాలు, తెగలు, వెనుకబడిన వర్గాల మహిళలకు కూడా తదనుగుణంగా ప్రయోజనం కలుగుతుంది. మహిళలకు 50 శాతం రిజర్వేషన్ల అమలులో దేశంలో ఆంధ్రప్రదేశ్ ఎనిమిదో స్థానంలో నిలవనుంది. ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, బీహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు ఇప్పటికే 50 శాతం సీట్లను మహిళలకు కేటాయిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇదే బాటలో ముందడుగేసింది.

**రిజర్వేషన్ల పెంపులో...**

| విభాగం | మొత్తంసీట్లు | మహిళలకు దక్కేవి |
|---|---|---|
| వార్డులు | 2,18,310 | 1,09,155 |
| సర్పంచ్‌లు | 21,807 | 10,904 |
| ఎంపీటీసీలు | 16,148 | 8,074 |
| జెడ్పీటీసీలు | 1,097 | 549 |
| జెడ్పీలు | 22 | 11 |

(26వ పేజీ తరువాయి ..)

**ఎక్కడి కేసులు అక్కడే..:** ఎంతో కీలకమైన ఈ చట్టం అమలుకు పకడ్బందీ యంత్రాంగం లేకపోవడం శోచనీయం. ప్రభుత్వం మొక్కుబడిగా పి.ఒ.లను గుర్తించి వదిలేసింది. ఐసీడీఎస్ పన్నులు చక్కబెట్టాల్సిన మహిళా, శిశు సంక్షేమశాఖ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్లు, ఆర్డీవోలు రోజువారీ పనుల్లో తలమునకలై ఉంటున్నారు. దీంతో ఫిర్యాదులు వస్తున్నప్పటికీ ఏమీ చేయలేకపోతున్నారు. ఎక్కడి కేసులు అక్కడే పెండింగ్‌లో ఉంటున్నాయి.

**బాధితుల అయోమయం :** గతంలో వేధింపులకు సంబంధించి ఫిర్యాదులు వస్తే పోలీసులు కేసు నమోదు చేసుకునేవారు. గృహహింస చట్టం వచ్చిన తర్వాత ఇది తమ పరిధిలో లేదని, ఐసీడీఎస్ కార్యాలయానికి వెళ్ళండని చెబుతున్నారు. అక్కడా బాధితులకు చుక్కెదురవుతుంది. రకరకాల కారణాలతో వచ్చిన ఫిర్యాదులను తిప్పిపంపుతున్నారు. బాధితులు ఏం చేయాలో పాలుబోని పరిస్థితుల్లో పడిపోతున్నారు. ■



భీశెట్టి.ఎ. బాబ్జీ

# పాత రాజకీయంలో కొత్త సమీకరణాలు



## విజయనగరం జిల్లా లేఖ

విజయనగరం జిల్లాకు రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేకస్థానం ఉంది. విద్యావేత్త, నిజాయతీపరుడు, అపరదానకర్ణుడు స్వర్గీయ పి.వి.జి. రాజు, అంధ్రకేసరి ప్రకాశం పంతులు ఈ జిల్లా నుండి రాజకీయాల్లో కీలకస్థానం పొందినవారేకావడం అత్యంత ముఖ్యవిషయం !!

> **ఎదురు గాలిలో బొత్స"బంధుగణం"**
> **"అశోక" వనంలో తెలుగుదేశం**
> **జగన్ గూటిలో సాంబశివరాజు**
> **విలీనానికి ముందే లీనమైన ప్ర.రా.ప**

1983లో విజయ నగరం జిల్లా రాజకీయాలు కీలక మలుపు తిరిగాయి, తెలుగుదేశం పార్టీకి జిల్లా ప్రజలు బ్రహ్మరధం పట్టారు, ఆనాటి 12 నియోజక వర్గాలు, జిల్లా పరిషత్, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు, మొత్తం తెలుగుదేశపార్టీ ఖాతాలోకి వెళ్లాయి, అంచెలంచెలుగా తెలుగుదేశం పార్టీ తన పట్టు కోల్పోతూ 1989 లో జరిగిన జమిలి ఎన్నికల్లో పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ కైవశం చేసుకునేలా చేసింది. 1987 వరకూ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్‌గా ఉన్న బొత్స సత్యన్నారాయణ (సత్తిబాబు) పార్లమెంటు సభ్యునిగా ఎన్నికయ్యారు. తరువాత సత్తిబాబు తన హవా ప్రదర్శిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బలం పుంజుకునేలా చేసారు.

– ఈ క్రమంలో భాగంగా సత్తిబాబు కాంగ్రెస్ పార్టీని తన చుట్టూ తిరిగేలా మల్చుకోగలిగారు. జిల్లాలో అధికారాన్ని తన బంధుగణం పరిధిలోకి తెచ్చుకున్నారు. భార్య ఝాన్సీలక్ష్మిని పార్లమెంటు సభ్యురాలుగా, తమ్ముడు అప్పలనర్సయ్యను గజపతినగరం నియోజక వర్గం శాసన సభ్యునిగా, సమీప బంధువు బడుకొండ అప్పలనాయుడును నెల్లిమర్ల శాసన సభ్యునిగా, మరో సమీప బంధువు బెల్లాని చంద్రశేఖర్‌ను జిల్లాపరిషత్ అధ్యక్షునిగా గెలిపించుకున్నారు. ఆయన మేనల్లుడు చిన్నశీను జిల్లాలో మంత్రి తరపున నిత్యం చక్రం తిప్పే సూత్రధారునిగా వ్యవహారాలు చక్కబెట్టే ఏర్పాటు చేసుకున్నారని ప్రజలు భావిస్తున్నారు. అయితే ఈ కుటుంబ ఆధిపత్యమే అటు పార్టీలో అసంతృప్తికీ, ఇటు ప్రజలలో నిరసనకీ దారితీసి, బొత్స "బంధుగణానికి" ఎదురు గాలిగా మారుతున్నదని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.



అశోక గజపతిరాజు    బొత్స సత్యనారాయణ    సాంబశివరాజు

విజయనగరం జిల్లాలో తెలుగుదేశాన్ని నిర్వీర్యం చెయ్యడంలో బొత్స విజయం సాధించారు. గత ఎన్నికల్లో విజయనగరం జిల్లాలోని 9 స్థానాలలో 7 స్థానాలను గెల్చుకుని, తెలుగుదేశాన్ని కేవలం రెండు స్థానాలకే పరిమితం చేశారు. ఇప్పుడు తాజాగా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యడ్ల రమణ ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్‌లో చేరడంతో తెలుగుదేశం పార్టీ మరింత బలహీనపడింది. మాజీ మంత్రి సీనియర్ నాయకులు అశోకగజపతి రాజు చుట్టూ తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు అయోమయంగా మిగిలింది.

గత ఎన్నికల్లో ఎంతో రాజకీయ సంచనాన్ని రేకెత్తించిన ప్రజారాజ్యం పార్టీ ఎన్నికల్లో ప్రభంజనాన్ని సృష్టించలేక

# విజయనగరం జిల్లా




## అసెంబ్లీ నియోజకవర్గాలు

1. కురుపాం
2. పార్వతీపురం
3. సాలూరు
4. బొబ్బిలి
5. చీపురుపల్లి
6. గజపతినగరం
7. నెల్లిమర్ల
8. విజయనగరం
9. శృంగవరపు కోట

## జిల్లాలోని మండలాలు

1. కొమరాడ
2. గుమ్మలక్ష్మీపురం
3. కురుపాం
4. జియమ్మవలస
5. గరుగుబిల్లి
6. పార్వతీపురం
7. మక్కువ
8. సీతానగరం
9. బలిజపేట
10. బొబ్బిలి
11. సాలూరు
12. పాచిపెంట
13. రామభద్రాపురం
14. బాడంగి
15. తెర్లాం
16. మెరకముడిదాం
17. దత్తిరాజేరు
18. మెంటాడ
19. గజపతినగరం
20. బొండపల్లి
21. గుర్ల
22. గరివిడి
23. చీపురుపల్లి
24. నెల్లిమర్ల
25. పూసపాటిరేగ
26. భోగాపురం
27. డెంకాడ
28. విజయనగరం
29. గంట్యాడ
30. శృంగవరపు కోట
31. వేపాడ
32. లక్కవరపు కోట
33. జామి
34. కొత్తవలస

పోయింది. ఒక్కసీటూ దక్కించుకోలేక పోవడంతో ఎన్నికల తర్వాత చతికిల బడింది. అప్పుడే పార్టీని వీడి చాలా మంది తలో దారి చూసుకున్నారు. ఇప్పుడు కాంగ్రెస్‌లో విలీనం చేస్తామని ప్రకటించినా ఆ పార్టీ ఇప్పటికే లీనమైనట్టు కనిపిస్తున్నది.

బొత్సకు రాజకీయ గురువుగా భావించే మాజీ మంత్రి 8 సార్లు శాసనసభకు గెలిచిన జిల్లా ప్రముఖులులో ఒకరైన పి.సాంబశివరాజు కాంగ్రెస్ పార్టీని విడిచి ఇప్పుడు జగన్ గూటికి చేరారు. జిల్లా అంతటా వున్న పరిచయాలను కాంగ్రెస్‌లో వున్నా అసంతృప్తిని వినియోగించుకుని మాజీ శాసనసభ్యులు కుంభ రవిబాబు, పెద్దంటి జగన్మోహనరావు పూడిమంగపతిరావు, తాడి వెంకట్రావులతో పాటు జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ వాకాడ నాగేశ్వరరావు శత్రుచర్ల చంద్రశేఖర రాజు తదితరుల్ని జగన్ పార్టీలోకి రాబట్టుకోగలిగారు. దీంతో కాంగ్రెస్ పార్టీ జిల్లాలో బాగా బలహీనపడుతున్నట్లు కనిపిస్తున్నది.

ఇదంతా విజయనగరం జిల్లాలో పాతరాజకీయం చుట్టూ తిరుగుతున్న నేతలు తమ స్థానాలను పదిల పర్చుకోడానికి తమ వ్యక్తిగత భవిష్యత్తు కోసం చేస్తున్న ప్రయత్నాలు మాత్రమే. ఈ కొత్త సమీకరణాల ప్రభావం ప్రజలమీద ఎంత వుంటుంది అన్న అంచనాలకు రావడం తొందరపాటు అవుతుంది.

జిల్లాలో యధేచ్ఛగా సాగుతున్న అధికార దుర్వినియోగం మీద, అవినీతిమీద ప్రజలలో తీవ్ర నిరసన సర్వే సర్వత్రా కనిపిస్తున్నది. నేతలు పార్టీలు మారుతున్న తీరుపై ప్రజలు కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఈ ప్రజానిరసన అవినీతిరహిత పాలనకీ నీతివంతమైన రాజకీయానికీ ఆదరణగా మారితేనే జిల్లాలో మంచి రాజకీయ సమీకరణాలకు మార్గం సుగమం అవుతుంది. ■

# అన్నా దీక్షకు మద్దత్తుగా




# అవినీతికి వ్యతిరేకంగా లోక్‌సత్తా

## చిలకలూరిపేట

అవినీతి రహిత సమాజాన్ని స్థాపిద్దామని లోక్‌సత్తా పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి మాదాసు భానుప్రసాద్ పిలుపు నిచ్చారు. సామాజిక ఉద్యమకారుడు అన్నాహజారే డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించడంతో పట్టణవీధుల్లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా నాయకులు షేక్ అబ్దుల్ జబ్బార్, మురికిపూడి ప్రసాద్, షేక్ సాదిక్, ఎం.శ్రీనివాస్, సిద్ధిక్, కార్యకర్తలు, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చిత్తూరు

అన్నా హజారే చేస్తున్న అమరణ నిరాహార దీక్షకు మద్దతుగా లోక్‌సత్తా పార్టీ స్థానిక జనతా బజారు వద్ద ఒక్కరోజు దీక్షను చేపట్టింది. దీక్షనుద్దేశించి పార్టీ జిల్లా కన్వీనర్ జయకుమార్ మాట్లాడుతూ..అవినీతిని సమూలంగా నిరోధించేలా జన్‌లోక్‌పాల్ బిల్లును తేవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కె.జానకిరామిరెడ్డి, పట్టణ కార్యదర్శి కె.అమరనాథ్, పార్టీ నాయకులు సుందరాజు, అరుణ్‌కుమార్, కె.కె.రవి, దుగ్గాని జయరాం, చెంగల్రాయరెడ్డి, శ్రీనివాస్, సయ్యద్, మురళీధర్‌రెడ్డి, అమర్‌నాథ్ పాల్గొన్నారు.

## మిర్యాలగూడ

సామాజిక కార్యకర్త అన్నా హజారే దీక్షకు మద్దతుగా లోక్‌సత్తా 48 గంటల నిరాహారదీక్షను స్థానిక మున్సిపల్ కాంప్లెక్స్ ఎదుట చేపట్టింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు మారేపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..ఏ ప్రభుత్వ హయాంలో జరగని కుంభకోణాలు, అవినీతి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే చోటుచేసుకున్నాయని ఆరోపించారు. ఈ దీక్షలో లోక్‌సత్తా కన్వీనర్ కుంచం గోపి, యువసత్తా పట్టణ అధ్యక్షులు రాజోలు నర్సింహా, ప్రధాన కార్యదర్శి లతీఫ్‌ఖాన్, ఉపాధ్యక్షులు ఎస్.కె.యూసుఫ్‌ఖాన్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రంగయ్య, నవాజ్ పాల్గొన్నారు.

## కనిగిరి

అన్నా హజారే నిరాహార దీక్షకు మద్దతుగా లోక్‌సత్తా పార్టీ ఆధ్వర్యంలో లోక్‌సత్తా పార్టీ కార్యాలయం నుంచి రెవిన్యూ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా లోక్‌సత్తా పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు కె.శివనారాయణ మాట్లాడుతూ..నేటి రాజకీయాలు అవినీతి కుంభకోణాలతో నిండి పోయాయన్నారు. కార్యక్రమంలో లోక్‌సత్తా పార్టీ నాయకులు అల్లాబక్ష్, సుందర్‌రావు, విజయలక్ష్మి, నాగభూషణం, తిరుపతిరెడ్డి, రాయుడు, పాపారావు, నాగరాజు, శ్రీరామ్, ఇసాక్, కొండలు, రమణయ్య, జయకుమారి తదితరులు పాల్గొన్నారు.



## విజయవాడ

జనలోక్‌పాల్ బిల్లును పార్లమెంటులో ఆమోదించాలని ప్రముఖ సంఘ సేవకులు అన్నా హజారే చేస్తున్న దీక్షకు మద్దతుగా అర్బన్ లోక్‌సత్తా పార్టీ ఒక్కరోజు నిరాహార దీక్షను చేపట్టింది. ఈ సందర్భంగా అర్బన్ లోక్‌సత్తా పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ..నేటి అవినీతిని యువతరం మాత్రమే ఎదుర్కోగలదని, దేశంలో ఎక్కడ అవినీతి జరిగినా లోక్‌సత్తా పార్టీ దానికి వ్యతిరేకంగా పోరాడుతుందని అన్నారు. ఈ

కార్యక్రమంలో అర్బన్ ఉపాధ్యక్షులు నిమ్మగడ్డ మోహన్ డాంగే, కార్యదర్శి భూపతి శోభారాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుపాటి వజీర్, మాజీ కార్యదర్శి హరిబాబు, యువసత్తా జిల్లా కార్యదర్శి శివకుమార్, మహిళాసత్తా అధ్యక్షురాలు సరళకుమారి, జగన్‌మోహన్‌రావు, పొట్లూరి కృష్ణారావు, కొంజేటి చెన్నమల్లేశ్వరరావు, వేమూరి క్రాంతికుమార్, యస్.ఎ.షరీఫ్‌సిన్హా, మధుబాబు, హేమంత్‌కుమార్, నవీన్, భార్గవి, యస్.కె.బాబు, పి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాయదుర్గం

అవినీతి రహిత సమాజం కోసం పార్లమెంటులో జాన్ లోక్‌పాల్ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ యువత తలపెట్టిన పాదయాత్రకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేస్తూ లోక్‌సత్తా తాలూకా అధ్యక్షుడు బాబు మాట్లాడుతూ.. అవినీతి రహిత సమాజం కోసం చేపట్టే పాదయాత్రకు యువకులు, మేధావులు తమ మద్దతు ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎస్.కె.అబ్దుల్లా, కార్యదర్శి రియాన్‌బాషా, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీకాకుళంలో రైతు సదస్సు

ప్రజల ఆహార భద్రత కోసం రైతుల ఆదాయ భద్రతను ఫణంగా పెట్టడం ప్రభుత్వాలకు తగదని రైతు సదస్సులో లోక్‌సత్తా పార్టీ కార్యదర్శి బండారు రామ్మోహనరావు అన్నారు. పార్టీలకు అతీతంగా రైతులు సంఘటితం కావాలని స్వతంత్ర రైతు సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతులకు గిట్టుబాటుధర, లాభసాటి ఆదాయం కావాలన్నారు. అమ్మబోతే అడివి-కొనబోతే కొరివిలా మారిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో లోక్‌సత్తా రాష్ట్ర కార్యదర్శి డి.విష్ణుమూర్తి, జిల్లా అధ్యక్షుడు కె.పోలినాయుడు, జిల్లా కార్యదర్శి జగదీష్, యువసత్తా జోనల్ కో-ఆర్డినేటర్ పంచాది రాంబాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరం

### రైతుల సమస్యలపై పోరాటం

**బొబ్బిలి:** రైతుల సమస్యలకోసం పోరాటానికి రాజకీయపార్టీలతో సంబంధం లేకుండా రైతు సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు లోక్‌సత్తా రాష్ట్ర కార్యదర్శి బండారు రామ్మోహనరావు, జిల్లా అధ్యక్షుడు బి.బాబ్జి అన్నారు. ప్రధానంగా రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించడం, స్వేచ్ఛా వాణిజ్యం, ఎగుమతులు ప్రోత్సాహించడం వంటి వాటిపై దృష్టిసారించాలన్నారు. జిల్లాలోని చీపురుపల్లి, పార్వతీపురం, సాలూరు, బబ్బిలి నియోజక వర్గాల్లో పర్యటించి సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు వేమిరెడ్డి లక్ష్మునాయుడు, కె.సూరిబాబు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

### లోక్‌సత్తాలో చేరిన యువకులు

**శృంగవరపుకోట:** లచ్చందర పాలెనికి చెందిన యువకులు యువసత్తా కార్యదర్శి కాండ్రేగుల ఈశ్వరరావు ఆధ్వర్యంలో లోక్‌సత్తాలో చేరారు. నియోజకవర్గ ఇన్‌చార్జి వీరిని ఆహ్వానించారు. గ్రామ కమిటి ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా వజ్రపు శ్రీను, కార్యదర్శిగా గేదేల గౌరి, ఉపాధ్యక్షుడిగా ఖండపల్లి ఈశ్వరరావు, సహాయ కార్యదర్శిగా మామిడి రాము, కార్యవర్గ సభ్యుడిగా గేదేల సత్యారావు, బంగారుబాబు, చంద్రరావు, కె.ఎరుకునాయుడు, బైరాగి, రమణ, నాగరాజు, రామకృష్ణ, వీరన్నలను ఎంపిక చేశారు.

## విశాఖ పట్టణం

అవినీతి నిర్మూలనకు చట్టాలతో పాటు ప్రజల నిరంతర జాగరూకత, నిఘా అవసరమని లోక్‌సత్తా రాష్ట్ర కార్యదర్శి బండారు రామ్మోహనరావు అన్నారు. విశాఖ నగర పరిధిలో నియోజకవర్గ లోక్‌సత్తా బాధ్యులు మరియు కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. విశాఖలో ఇంటింటికీ లోక్‌సత్తా కార్యక్రమాన్ని ప్రారంభించి సభ్యత్వ నమోదు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా పార్టీ గ్రేటర్ విశాఖ ఉ పాధ్యక్షులు ఎన్.వేణుగోపాల్, ఎ.గోవర్ధనరెడ్డి, బాబురావు, కిషోర్, కె.ఎస్.బాబు, గున్నయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం

### అవినీతి అంతానికి ప్రజాచైతన్యమే మార్గం

**శ్రీకాకుళం:** లోక్‌పాల్ బిల్లు వస్తే దేశంలో అన్ని స్థాయిల్లో కొంతమేర అవినీతి తగ్గుతుందని అధికార వికేంద్రీకరణ, పాలనా సమాచారం, సిటిజన్ ఛార్టర్లు సక్రమంగా అమలుచేసినపుడే కిందిస్థాయిలో అవినీతిని నిర్మూలించవచ్చని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండారు రామ్మోహనరావు అన్నారు. శ్రీకాకుళం జిల్లా లోక్‌సత్తా పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ పట్టణాలు, మండలాలలో పార్టీ సభ్యత్వ నమోదు శాఖల ఏర్పాటుపై నిర్దిష్టంగా బాధ్యతలు తీసుకున్నారు.

# నర్సరావుపేటలో వార్డు కమిటీల ఏర్పాటు

**లోక్‌సత్తా 5వ వార్డు కమిటీ ఎన్నిక**

**నరసరావుపేట:** లోక్‌సత్తా పార్టీ రామిరెడ్డిపేట శాఖ అధ్యక్షులుగా ఆళ్ళ సుబ్బారెడ్డి ఉపాధ్యక్షుడుగా మోదుగుల సూర్యకుమారి, కార్యదర్శిగా కోమటి రాములు, కార్యవర్గ సభ్యులుగా షేక్ ఖాదర్ మస్తాన్, దేవరపల్లి వేదాద్రిరెడ్డి, స్వరాజ్యలక్ష్మి, విహార్‌రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**లోక్‌సత్తా 26వ వార్డు కమిటీ ఎన్నిక**

**నరసరావుపేట:** స్థానిక 26వ వార్డు లోక్‌సత్తా కమిటీ అధ్యక్షులుగా గడ్డం వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షుడుగా చెరుకూరి సుబ్బయ్య, కార్యదర్శిగా పాత వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులుగా గుర్రం కృష్ణమూర్తి, గర్రె సుజాత, దేవర గోపి, పూజారి కొండయ్యలు ఎన్నికయ్యారు. తర్వాత జరిగిన చర్చలో కొన్ని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికై పోరాడాలని తీర్మానించారు.

## లోక్‌సత్తా పార్టీ కార్యకలాపాలు

**లోక్‌సత్తా 23వ వార్డు పార్టీ కమిటీ ఎన్నిక**

లోక్‌సత్తా పార్టీ 23వ వార్డు కమిటీ అధ్యక్షులుగా ఈదర గోపీచంద్, ఉపాధ్యక్షులుగా గుర్రం శ్రీరాములు, కార్యదర్శిగా షేక్ మస్తాన్‌వలి, కార్యవర్గ సభ్యులుగా కె.ఆర్.ప్రసన్నకుమార్, యడ్లపాపారావు, సత్తెనపల్లి నాగరాజు, బండి నిర్మల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ఎన్నిక అధికారిగా పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు అత్తలూరి బాలభాస్కర్ వ్యవహరించారు.

**లోక్‌సత్తా 11వ వార్డు కమిటీ ఎన్నిక**

**నరసరావుపేట:** లోక్‌సత్తా నిర్వహించిన సంస్థాగత ఎన్నికల్లో 11వ వార్డుకు అధ్యక్షుడిగా పూనాటి వెంకట్రామయ్య ఉపాధ్యక్షుడిగా దేవినేని నాగజ్యోతి, కార్యదర్శిగా మాగులూరి బసిరెడ్డి, సహాయ కార్యదర్శిగా బీవిఎన్.మూర్తి, కార్యవర్గ సభ్యులుగా కడియాల సురేంద్రం, అత్తలూరి రామలింగేశ్వరరావు, సంతోష్‌పవన్, నాగార్జునలు ఎన్నికయ్యారు.

**లోక్‌సత్తా 14వ వార్డు కమిటీ ఎన్నిక....**

14వ వార్డు అధ్యక్షుడుగా అత్తలూరి బాల భాస్కర్, కార్యదర్శిగా రెంటాల రంగయ్య, ఉపాధ్యక్షులుగా ఆర్.సీతారామారావు, కార్యవర్గ సభ్యులుగా నబి ఖాశింవలి, శివరాత్రి రాములు, చంద్రశేఖర గుప్తా ఎన్నికయ్యారు.

**ఈ కార్యక్రమాలలో పట్టణ అధ్యక్షులు ఈదర గోపిచంద్, కార్యదర్శి కె.ఆర్. ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.**

# అనంతపురంలో జిల్లా పార్టీ కార్యాలయం




సమైకాంధ్ర-తెలంగాణపై కేంద్రం వెంటనే ఓ ప్రకటన చేయాలని, రాజకీయ అనిశ్చితిని తొలగించాలని నగరంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. అదేరోజు పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో లోక్‌సత్తా పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు డి.వి.వి.యస్. వర్మ, రాయలసీమ ఇన్‌చార్జి విజయేంద్రరెడ్డి, జిల్లా ఇన్‌చార్జి ఓంకార్, పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనాథ్, నియోజకవర్గ ఇన్‌చార్జి కొండయ్య, వన్నూరప్ప, నాగరాజు, రాయల్ కొండయ్య, సత్యనారాయణ, నిజాం, నాగేంద్ర, కాశప్ప తదితరులు పాల్గొన్నారు.

# లక్కవరపు కోట మండలంలో పార్టీ శాఖల ఏర్పాటు

**విజయనగరం జిల్లా లక్కవరపు కోట మండలంలో వివిధ గ్రామాలలో ఏర్పడిన లోక్‌సత్తా పార్టీ శాఖల వివరాలు**

### చందులూరు గ్రామం

అధ్యక్షుడుగా ఎస్.దేవిప్రసాద్, కార్యదర్శిగా గండి గోవింద్, కార్యవర్గ సభ్యులుగా కొయ్యాన గౌరి, కాకి శ్రీను, రొంగలి నగేష్, కె.వి.యస్. యస్. నాయుడు, రేవడి రవికుమార్, ఎమ్.జి. నాయుడు ఎన్నికయ్యారు.

### సంతపేట గ్రామం

అధ్యక్షుడుగా గౌరి నాయుడు, కార్యదర్శిగా దాసరి ప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా జామి రఘు, దాడి బంగారయ్య, కొటాన నాయుడు, ఎ.అప్పారావు, డి.సన్యాసిరావు ఎన్నికయ్యారు.

### కిత్తన్నపాలెం గ్రామం

అధ్యక్షుడుగా వంకల ఎర్నినాయుడు, కార్యదర్శిగా దుక్కు దేముడు, కార్యవర్గ సభ్యులుగా యడ్ల భాస్కరరావు, ఇ.గౌరి, కిలారి సూరిబాబు ఎన్నికయ్యారు.



**కిత్తన్నపేటలో లోక్‌సత్తా పార్టీలో చేరిన యువకులతో పార్టీ నాయకులు ఇ. ప్రతాప్‌వర్మ, దొడ్డి నాగార్జున రావు**

### రంగరాయపురం గ్రామం

అధ్యక్షుడుగా విభూది లక్ష్మణరావు, కార్యదర్శిగా కరెడ్ల సన్యాసిరావు, కార్యవర్గ సభ్యులుగా బండా వెంకట రమణ, కరెడ్ల రవిశంకర్, పిల్లా శ్రీను, కరెడ్ల శంకర్, కరెడ్ల గణేష్, విభూది రమేష్ ఎన్నికయ్యారు.

### పెద్ద కృష్ణంరాజు పురం

అధ్యక్షుడిగా దుమ్ములూరి శివకుమార్, కార్యదర్శిగా జె.సంతోష్, కార్యవర్గ సభ్యులుగా రమేష్, దుమ్ములూరి వినోద్, కిలపర్తి వినోద్, కనిగొడ్ల గణేష్, పల్లా సతీష్ ఎన్నికయ్యారు.

**తిరుపతి**

## అన్నా హజారేకు మద్దతుగా దీక్ష

**తిరుపతి:** అన్నా హజారే నిరాహార దీక్షకు మద్దతుగా లోక్‌సత్తా పార్టీ తిరుపతి మున్సిపల్ ఆఫీసు ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టింది. ప్రజల కోసం చేస్తున్న ఈ ఉద్యమంలో ప్రతి భారతీయుడు స్వచ్ఛందంగా పాలు పంచుకొని ప్రభుత్వాల మెడలు వంచి జనలోక్‌పాల్ బిల్లును సాధించి తద్వారా భవిష్యత్తులో అవినీతికి పాల్పడే ఎటువంటి వ్యక్తినైనా జైలులో పెట్టి దోచుకున్న సొమ్మును రాబట్టే విధంగా చట్టాలను బలోపేతం చేయాలని లోక్‌సత్తా పార్టీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో సిద్దయ్యానాయుడు, బెల్లంకొండ సురేష్, బాలసుబ్రమణ్యం, మునిచంద్ర, చంద్రబాబు, సుధాకర్, రవిశంకర్‌రెడ్డి, రమేష్, బసిరెడ్డి, రమణారెడ్డి, విక్రమం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ దోపిడీని అరికట్టాలి

**తిరుపతి:** హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ డీలర్ అయిన టీటీ ట్రేడర్స్ యాజమాన్యం వినియోగదారుల నుంచి అధిక ధరలు వసూలు చేస్తోందని, దీనిని వెంటనే అరికట్టాలని లోక్‌సత్తా తిరుపతి నియోజకవర్గ అధ్యక్షుడు సిద్దయ్యానాయుడు డిమాండ్ చేశారు. పార్టీకార్యకర్తలతో ఏజెన్సీకి వెళ్ళి వినియోగదారుల వద్ద అదనంగా వసూలు చేసిన సొమ్మును తిరిగి ఇవ్వాలని నిలదీశారు. దీంతో ఏజెన్సీ అధికారులు అదనంగా వసూలు చేసిన సొమ్మును తిరిగి చెల్లించారు. ఈ విషయమై 73 మంది బాధితులు డి.ఎస్.ఓ, జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు.

# అవీ.... ఇవీ...



## అశ్లీల పోస్టర్లను తొలగించండి

**నరసరావుపేట:** అశ్లీల పోస్టర్లు నిషేధ వారోత్సవాల సందర్భంగా పట్టణంలోని అరండల్‌పేటలో ఇళ్ళగోడలపై ఉన్న అశ్లీల పోస్టర్లను లోక్‌సత్తా ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తొలగించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వీరభద్రయ్య, మున్సిపల్ అధికారులు కె.రామమోహనరావు, తహసీల్దార్ కె.పార్ధసారధి, అశ్లీల ప్రతిఘటనావేదిక నాయకులు ఈదర గోపీచంద్, లోక్‌సత్తా నాయకులు కె.వి.రామారావు, కె.లలితకుమారి, గంటా నిర్మలాబోస్, ఆళ్ళ సుబ్బారెడ్డి, ఉత్తమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మహిళా కమిషన్‌ను పునరుద్దరించాలి

**నరసరావుపేట:** రాష్ట్ర మహిళా కమిషన్‌ను పునరుద్దరించాలని జిల్లా మహిళాసత్తా అధ్యక్షురాలు కె.లలితకుమారి అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక రెడ్‌క్రాస్ హాలులో జరిగిన మహిళా సదస్సులో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాజీ మునిసిపల్ ఛైర్మన్లు జోగేశ్వరమ్మ, కుంచాల రోశమ్మ, వైస్ ఛైర్మన్ మాలినీదత్తు, డా.పోపూరి రమారాణిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళాసత్తా పట్టణ శాఖ అధ్యక్షురాలు జి.నిర్మలాబోస్, పలు మహిళా సంఘాల నాయకురాళ్ళు పాల్గొన్నారు.



## చెత్తపై పన్నుపెంచిన ట్రేడ్ లైసెన్సులను రద్దు కోసం నిరసన

చెత్తపై పన్నును రద్దు చేయాలని, పెంచిన ట్రేడ్ లైసెన్సులను విరమించుకోవాలని కోరుతూ లోక్‌సత్తా పార్టీ అర్బన్ జిల్లా అధ్యక్షుడు చుండూరి రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఉపాధ్యక్షులు యన్.యం.డాంగే, మాజీ జిల్లా కార్యదర్శి గోళ్ళ హరిబాబు, మహిళాసత్తా కార్యదర్శి శోభారాణి, జిల్లా కార్యదర్శి వాడపల్లి శ్రీదేవి, యువసత్తా జిల్లా కార్యదర్శి శివకుమార్, జగన్‌మోహన్‌రావు, కొండలరావు, విజయ్‌కుమార్, రాజీపవన్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌సత్తా టైమ్స్‌కు కార్యకలాపాల వార్తలు పంపించే వారికి సూచన

**లోక్‌సత్తా టైమ్స్‌లో ప్రచురించడానికి మీరు పంపించే కార్యక్రమాల వార్తలను ప్రత్యేకంగా "ఎడిటర్ లోక్‌సత్తా టైమ్స్" పేరుమీద పంపించాలి. వాటిని మాత్రమే పరిశీలించడం జరుగుతుంది.**

**ప్రజా సమస్యలపై చేసే కార్యక్రమాలు పార్టీ శాఖల ఏర్పాటు శిక్షణకు సంబంధించిన కార్యక్రమాల వార్తలకు ప్రాధాన్యత ఉంటుంది. పత్రికా ప్రకటనలు పంపకండి. మీరు పంపించే ఫొటోల వెనుక ఆ కార్యక్రమ వివరాలను తప్పక రాయాలి. వార్తలను ప్రతినెల 12వ తేది - 27 తేదీలోగా అందేలా పంపించగలరు.**

ఎడిటర్, లోక్‌సత్తా టైమ్స్,
ఇం.నం. 5-10-180/ఎ&ఎ1, బ్యాంక్ లేన్స్, హిల్‌ఫోర్ట్ రోడ్,
హైదరాబాద్ - 500 004, ఫోన్: 040-2323 1818
loksattatimeslsp@gmail.com



చిత్తూరు జిల్లా తిరుపతిలో అన్నా హజారేకి మద్దతుగా ర్యాలీ



చిత్తూరు జిల్లా తిరుపతిలో అన్నా హజారేకి మద్దతుగా నిరాహారదీక్ష



శ్రీకాకుళం జిల్లాలో అన్నా హజారేకి మద్దతుగా ర్యాలీ



విజయనగరం జిల్లా కార్యవర్గ సమావేశం




అవినీతికి వ్యతిరేకంగా వైబిఐ....



విజయనగరం జిల్లా చీపురుపల్లిలో కార్యవర్గ సమావేశం





శ్రీకాకుళం జిల్లా రైతులతో లోక్‌సత్తా

RNI.Reg. No. APTEL/2010/32219 Postal Reg. No. HD/1126/2010-12



ఏప్రిల్ 13వ ఆచంటలో
స్వతంత్ర రైతు సంఘాల సదస్సులో
డా॥ జయప్రకాష్ నారాయణ్

To,

**Book-Post**
PRINTED MATTER

If not delivered please return to:

**Lok Satta Times**
H.No. 5-10-180/A&A1,
Band Lanes, Hill Fort Road,
Hyderabad- 500 004.

Edited, Printed & Published at Hyderabad by Dr. Jayaprakash Narayan, Flat No. B. 504, Pasha Court, Somajiguda, Hyderabad - 500 082, Printed at Kala Jyothi Process Pvt., Ltd., 1-1-60/5, RTC"X" Roads, Hyderabad